సామాన్యుడి ఆయుధం

# ప్రజల అస్త్రం

T/AP/2024/0304/1072/41

తెలుగు దినపత్రిక

ANDHRA PRADESH

prajalaastram999@gmail.com

పేజీలు : 8

ప్రచురణ: ఆంధ్రప్రదేశ్ సంపుటి: 1 సంచిక: 282 పేజీలు: 8 ఆదివారం 23 -2-2025 వెల: 5/రూ -



**విలేకరులు కావలెను..**

అస్త్రం తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలకు స్టాఫ్ రిపోర్టర్స్, నియోజకవర్గ ఇన్చార్జులు, మండల రిపోర్టర్లు కావలెను.. సీనియర్ రిపోర్టర్స్ కి ప్రాధాన్యత ఇవ్వబడును.. మరిన్ని వివరాలకు సంప్రదించండి.

ఎడిటర్, 89193 45606


# మిర్చి రైతుల సమస్యలపై బాబు ఫోకస్



## రైతు సంఘం నేతలతో చంద్రబాబు చర్చ

అమరావతి: మిర్చి రైతుల సమస్యలపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు స్పెషల్ ఫోకస్ పెట్టారు. చంద్రబాబుతో రైతు సంఘం నేత మన్నవ సుబ్బారావు శనివారం ఏపీ సచివాలయంలో సమావేశం అయ్యారు. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించారు. ఈ సమావేశంలో చర్చించిన అంశాలను మీడియాకు మన్నవ సుబ్బారావు వెల్లడించారు. రైతు సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని రైతు సంఘం నేత మన్నవ సుబ్బారావు తెలిపారు.సీఎం చంద్రబాబు రైతులకు సంబంధించి కొన్ని సూచనలు చేశారని అన్నారు. ఎకరాకు రూ.3 లక్షలు అవుతుందంటే సీఎం ఆశ్చర్యం వ్యక్తం చేశారని తెలిపారు. మిర్చి పంటలకు టెక్నాలజీ. వాడమని సీఎం చంద్రబాబు చెప్పారని అన్నారు. ఎలక్ట్రానిక్ కాటా ఉపయోగించమని సీఎం చెప్పారని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం నుంచి కొంత ఆర్థిక సహాయం అందుతుందని సీఎం చంద్రబాబు చెప్పారని అన్నారు. కేంద్ర.

- మిగతా 2వ పేజీలో



## లిఫ్ట్‌లో ఇరుక్కుని చికిత్స పొందుతున్న బాలుడు మృతి

**కన్నీరుమున్నీరవుతున్న తల్లిదండ్రులు..**

హైదరాబాద్: ప్రమాదవశాత్తు అపార్ట్‌మెంట్ లిఫ్టులో ఇరుక్కుపోయిన బాలుడు మృతి చెందాడు. శుక్రవారం అపార్ట్‌మెంట్ లిఫ్టుకి, గోడకి మధ్య ఇరుక్కుపోయి.. రెండున్నర గంటలపాటు నరకయాతన అనుభవించిన ఆరేళ్ల బాలుడిని బయటకు తీసి నీలోఫర్ ఆస్పత్రికి తరలించారు.

మిగతా 2లో



## సొరంగ ప్రమాదానికి బాధ్యత రేవంత్‌దే

**రక్షణ చర్యలు లేకుండా పనులు చేపట్టారు**

**బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్**

**ముమ్మాటికీ ప్రభుత్వ వైఫల్యమన్న హరీష్ రావు**

హైదరాబాద్, : ఎస్ఎల్‌బీసీ సొరంగం వద్ద జరిగిన ప్రమాదానికి పూర్తి బాధ్యత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిదేనని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. సుంకిశాలలో రీటైనింగ్ వాల్ కుప్పకూలిన ఘటన మరువకముందే రాష్ట్రంలో మరో దుర్ఘటన జరగడం కాంగ్రెస్ సర్కారు వైఫల్యానికి నిదర్శనమని మండిపడ్డారు. గుత్తేదార్లతో కుమ్మక్కై, కమిషన్ల వేటలో పర్యవేక్షణ గాలికి

మిగతా 2లో



# కుప్పకూలిన సొరంగం

**శ్రీశైలం ఎడమగట్టు కాల్వ (ఎస్ఎల్‌బీసీ) సొరంగం పనుల్లో ప్రమాదం**

**నీటి ఊట పెరగడంతో కాంక్రీట్ సెగ్మెంట్లు ఊడిపోయి.. భారీ శబ్దంతో కూలిపడిన పైకప్పు**

**50 మంది కార్మికులు సురక్షితంగా బయటకు.. ఇద్దరు ఇంజనీర్లు, ఇద్దరు మెషీన్ ఆపరేటర్లు, నలుగురు కార్మికులు లోపలే..**

**హుటాహుటిన సహాయక చర్యలు.. శిథిలాలు, బురదతో తీవ్ర ఇబ్బంది**

**టన్నెల్‌లో నీటిని, బురదను తొలగిస్తున్నామన్న మంత్రి ఉత్తమ్**

**ప్రమాదంపై సీఎం రేవంత్ దిగ్భ్రాంతి.. ఉన్నత స్థాయి సమీక్ష.. సహాయక చర్యలు వేగిరం చేయాలని ఆదేశం**

**సీఎంకు మోదీ ఫోన్.. ప్రమాదంపై ఆరా**

హైదరాబాద్: శ్రీశైలం ఎడమ గట్టు కాల్వ (ఎస్ఎల్‌బీసీ) సొరంగం తవ్వకం పనుల్లో ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. శనివారం ఉదయం సొరంగం పైకప్పు ఒక్కసారిగా కుప్పకూలడంలో 8 మంది లోపలే చిక్కుకుపోయారు. అందులో ఇద్దరు ఇంజనీర్లు, మరో ఇద్దరు మెషీన్ ఆపరేటర్లు, నలుగురు కార్మికులు ఉన్నారు. వారిని కాపాడేందుకు అధికారులు హుటాహుటిన సహాయక చర్యలు చేపట్టారు. కానీ బాధితులు సొరంగంలో 14 కిలోమీటర్ల లోపల శిథిలాలు, బురదలో చిక్కుకుపోవడంతో బయటికి తీసుకురావడం కష్టంగా మారింది. ఘటన విషయం తెలిసిన సీఎం రేవంత్‌రెడ్డి వేగంగా సహాయక చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, జూపల్లి కృష్ణారావు టన్నెల్ వద్దకు చేరుకుని పరిస్థితిని పరిశీలించారు. మరోవైపు సీఎం రేవంత్‌కు ప్రధాని మోదీ ఫోన్ చేసి ప్రమాదంపై ఆరా తీశారు. సహాయక చర్యల కోసం ఎన్డీఆర్ఎఫ్ బృందాలను పంపుతామని, పూర్తి సహకారం అందిస్తామని ప్రధాని హామీ ఇచ్చారు. శ్రీశైలం జలాశయం నుంచి కృష్ణా జలాలను తరలించే 'ఎస్ఎల్‌బీసీ' ప్రాజెక్టులో భాగంగా భారీ సొరంగం నిర్మిస్తున్నారు. నాగర్‌కర్నూల్ జిల్లా దోమలపెంట వైపు (టన్నెల్ ఇన్‌లెట్) నుంచి టీబీఎం (టన్నెల్ బోరింగ్ మెషీన్)తో ఈ తవ్వకం కొనసాగుతోంది. కొంతకాలం కింద టీబీఎం బేరింగ్ చెడిపోగా పనులు నిలిచిపోయాయి.



## మహా కుంభమేళా 60 కోట్లు!

**ప్రయాగ్‌రాజ్‌కు భక్తుల పోటు .. 26నాటికి ఈ సంఖ్య 65కోట్లు దాటే అవకాశం**

మహాకుంభ్‌నగర్, ప్రయాగ్‌రాజ్‌లోని త్రివేణీ సంగమం వద్ద మహా కుంభమేళాలో పుణ్య స్నానాలు చేసిన భక్తుల సంఖ్య 60 కోట్లు దాటిందని ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం శనివారం ప్రకటించింది. దేశంలో సనాతన ధర్మం పాటించే 110 కోట్ల మందిలో సగం మందికి పైగా

## గ్రూప్-2 మెయిన్స్‌అభ్యర్థుల ఆందోళన

**బెజవాడలో ఏపీపీఎస్సీ కార్యాలయం వద్ద బైఠాయింపు**

**అధికారులకు వినతిపత్రం అందజేత**





## నిరుద్యోగ రహిత ప్రాంతంగా కనిగిరి

**ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి**

## అమరావతి నిర్మాణ పనులకు ముహూర్తం ఖరారు

**మార్చి 15నుంచి ప్రారంభం అవుతాయని వెల్లడి**

**30వేల మంది కార్మికులతో శరవేగంగా నిర్మాణ పనులు**



అమరావతి, రాజధాని అమరావతి పనుల ప్రారంభానికి ప్రభుత్వం ముహూర్తం నిర్ణయించింది. ఎప్పుడెప్పుడు ప్రారంభమవుతాయా అని ఎదురుచూస్తున్న వేళ కీలక సమాచారం వచ్చేసింది.

# నిరుద్యోగ రహిత ప్రాంతంగా కనిగిరి



**కనిగిరి అస్త్రం ప్రతినిధి :** నిరుద్యోగా రహిత ప్రాంతంగా నియోజకవర్గాన్ని మార్చడం జరుగుతుందని కనిగిరి ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు. అందులో భాగంగా నియోజకవర్గాన్ని నిరుద్యోగ రహిత ప్రాంతంగా మార్చేందుకు ఎంప్లాయ్ మెంట్ రిజిస్ట్రేషన్ సెల్ ఏర్పాటు చేసినట్లు ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి అన్నారు. ఇందుకు సంబంధించిన వాల్ పోస్టర్ ను అమరావతి గ్రౌండ్స్ లో విడుదల చేశారు. 10వ తరగతి నుంచిపీజీ వరకు చదివిన వారు ఇక్కడ రిజిస్ట్రేషన్ చేసుకోవాలనిఅర్హులైన వారిని గుర్తించి వారికి జాబ్ మేళా ఏర్పాటు చేసి తద్వారా ఉద్యోగావకాశాలు కల్పించే అవకాశం కల్పించడం జరిగిందని. కనిగిరి ప్రాంత వాసులకు ఇది గొప్ప అవకాశం సద్వినియోగం కావున ప్రతి ఒక్కరు సభ్యునిగా పరుచుకోవాలని ఆయన కోరారు. ఈకార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మిర్చి రైతుల సమస్యలపై బాబు ఫోకస్

రాష్ట్ర ప్రభుత్వాలు రైతులను ఆదుకుంటాయని సీఎం చంద్రబాబు చెప్పారని అన్నారు. జగన్ వచ్చినపుడు నిజమైన రైతులు ఆందోళన చేయలేదని చెప్పారు. కిరాయి మూకలు వచ్చి ఆందోళన చేశారని మన్నవ సుబ్బారావు పేర్కొన్నారు. అంతకుముందు మిర్చి రైతులు, యార్డు ట్రేడర్లతో సీఎం చంద్రబాబు సమావేశం నిర్వహించారు. మిర్చి రైతుల సమస్యలు, ప్రస్తుత మిర్చి ధరలపై ప్రధానంగా చర్చించారు. ఈ సమావేశానికి వ్యవసాయ శాఖ, సహచర మార్కెంటింగ్ శాఖ, పశుసంవర్ధక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి గురుతు రాజశేఖర్, వ్యవసాయశాఖ డైరెక్టర్ ఢిల్లీ రావు, వ్యవసాయ మార్కెటింగ్ డైరెక్టర్ విజయ సునీత, వ్యవసాయశాఖకు సంబంధించి అధికారులు, ట్రేడర్లు సమావేశానికి హాజరయ్యారు. ముఖ్యంగా మిర్చి ధర గత కొంతకాలంగా తగ్గుతూ వస్తోంది. ముఖ్యమంత్రి చంద్రబాబు ఢిల్లీ వెళ్లి కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రితో భేటీ అయి రాష్ట్రంలో మిర్చి రైతుల సమస్యలపై వివరించడం, దానిపై కేంద్రం వెంటనే స్పందించి రాష్ట్రంలో చిల్లి ధర పరిస్థితిపై స్పందించి.. కేంద్రం నుంచి సహాయం అందిస్తామని చెప్పడంతో ఈరోజు గుంటూరు మిర్చి యార్డు ట్రేడర్లు, మిర్చి కొనుగోలు చేసే వర్తకులతో సీఎం కీలక సమావేశం నిర్వహించారు.

## లిఫ్ట్‌లో ఇరుక్కుని చికిత్స పొందుతున్న బాలుడు మృతి

అక్కడ చికిత్స పొందుతూ శనివారం ప్రాణాలు కోల్పోయాడు. ఆగాపుర గోడేకిఖబర్ ప్రాంతానికి చెందిన అజయ్‌కుమార్ కుమారుడు అర్ణవ్(6).. శుక్రవారం మధ్యాహ్నం తాతతో కలిసి రెడ్‌హిల్స్ శాంతినగర్ పార్కు ఎదురుగా ఉన్న మఫర్ కంఫర్ట్ అపార్ట్‌మెంట్ 3వ అంతస్తులో నివసిస్తున్న మేనత్త వద్దకు వెళ్లాడు. తాత చేతిలో లగేజీ ఉండటంతో బాలుడు చొరవ తీసుకుని లిఫ్టు గ్రిల్స్ తెరిచి ముందుగా లోపలికి వెళ్లాడు. తాత లగేజీ పెట్టేలోపే లిఫ్టు ఒక్కసారిగా పైకి వెళుతుండటంతో భయంతో బయటికి వచ్చేందుకు ప్రయత్నించి విఫలమయ్యాడు. ఈ క్రమంలో లిఫ్టుకు, గోడకు మధ్యలో బాలుడు ఇరుక్కుపోగా..కదిలే వీల్లేని పరిస్థితుల్లో గ్రౌండ్ ఫ్లోర్‌కు, మొదటి అంతస్తుకు మధ్య లిఫ్టు ఆగిపోయింది. అర్ణవ్ హాహాకారాలు, మనవడిని రక్షించండంటూ తాత వేసిన కేకలతో అపార్ట్‌మెంట్‌వాసులు అప్రమత్తమయ్యారు. విద్యుత్ సరఫరాను నిలిపివేసి పోలీసులకు సమాచారం అందించారు. నాంపల్లి ఇన్‌స్పెక్టర్ అప్పలనాయుడు, ఎమ్మెల్యే మాజిద్ హుస్సేన్ హుటాహుటిన అక్కడికి చేరుకోవడంతోపాటు డీఆర్‌ఎఫ్, అగ్నిమాపక బృందాలను, 108 అంబులెన్స్‌ను రప్పించి సహాయక చర్యలు చేపట్టారు. తొలుత గ్యాస్‌కటర్‌తో లిఫ్టు గ్రిల్స్‌ను తొలగించే ప్రయత్నం చేసినా.. బాలుడి క్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని చివరికి లిఫ్టు గోడలను బద్దలుకొట్టారు. దాదాపు 90 నిమిషాలు శ్రమించి అతికష్టమ్మీద బాలుడిని బయటికి తీశారు. నడుము, కడుపు భాగానికి తీవ్ర గాయాలై.. అపస్మారకస్థితికి చేరిన బాలుడికి 108 వైద్య బృందం ఆక్సిజన్ అందించి..అనంతరం నిలోఫర్ ఆసుపత్రికి తరలించింది. ఐసీయూలో చికిత్స పొందుతూ బాలుడు శనివారం మధ్యాహ్నం మృతి చెందాడు. బాలుడిని బతికించేందుకు తీవ్రంగా శ్రమించినట్లు వైద్య బృందం తెలిపింది. మధ్యాహ్నం 12.30 గంటలకు బాలుడు మృతి చెందినట్లు వెల్లడించింది. బాలుడి మృతితో కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరయ్యారు. రోదనలు మిన్నంటాయి. అపార్ట్‌మెంట్ వాసులు కూడా తీవ్రం కలత చెందారు.

## తెలంగాణ పరువు తీస్తున్న రేవంత్ రెడ్డి

కాంగ్రెస్ ప్రభుత్వంలో కోటీశ్వరులైన మహిళలను మాత్రమే రేవంత్ ఓట్లు అడగాలన్నారు. తెలంగాణ దివాలా తీసిందని.. గత 15 నెలలుగా కాంగ్రెస్ గోబెల్స్ ప్రచారం చేస్తోందని మండిపడ్డారు. స్వయంగా ముఖ్యమంత్రి తెలంగాణ పరువును గంగలో కలుపుతున్నారన్నారు. కాళేశ్వరంపై కొంతమంది సన్యాసులు చెత్తవాగుడు బంద్ చేయాలని అన్నారు. తెలంగాణ ఆర్థికస్థితిపై ఫిబ్రవరి 17న డిప్యూటీ సీఎం భట్టి విడుదల చేసిన సమగ్రమైన నివేదికను రేవంత్ చదువుకోవాలని సూచించారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై వాస్తవాలు చెప్పిన ఉప ముఖ్యమంత్రి భట్టికి ధన్యవాదాలు తెలియజేశారు. సంపద సృష్టించటంలో కేసీఆర్ ప్రభుత్వం

అద్భుతంగా పనిచేసిందన్నారు. రేవంత్ రెడ్డి యాక్సిడెంటల్ సీఎం అంటూ వ్యాఖ్యలు చేశారు. సిగ్గు.. మానం లేని మూర్ఖపు ముఖ్యమంత్రి అని విమర్శించారు. కేసీఆర్‌ను దూషించటం మానుకోకుంటే రేవంత్ మూల్యం చెల్లించుకుంటారని హెచ్చరించారు. పాపం భట్టి విక్రమార్క అమాయకంగా ఇరుక్కున్నారని.. ఆయన ఉద్యోగం ఉంటదో.. పోతుందో? అని అనుమానం వ్యక్తం చేశారు. అప్పులకు వడ్డీ.. రేవంత్ 6వేల 500 కోట్లు అంటున్నారని.. భట్టి 2 వేల 200 కోట్లు అంటున్నారని తెలిపారు. ఢిల్లీ పార్టీలకు తెలంగాణను పరిపాలించుట చేదకాదని తేలిందన్నారు. కేంద్రం ఇచ్చే దానికంటే.. కేంద్రానికి పన్నుల రూపంలో తెలంగాణ ఇచ్చేది ఎక్కువ అని చెప్పుకొచ్చారు. ఒక్క హామీ కూడా అమలు చేయకుండా.. అప్పులు ఎందుకు చేస్తున్నారని ప్రశ్నించారు.

# కుప్పకూలిన సొరంగం





(మొదటి పేజీ తరువాయి)

ఇటీవలే అమెరికా నుంచి పరికరాలు తెప్పించి మరమ్మతు చేశారు. నాలుగైదు రోజుల కిందే పనులను పునః ప్రారంభించారు. ప్రస్తుతం సొరంగం లోపల 14వ కిలోమీటర్ వద్ద పనులు జరుగుతున్నాయి. శనివారం ఉదయం టన్నెల్ ఇన్‌లెట్ నుంచి 14 కిలోమీటర్ పాయింట్ వద్దకు ప్రాజెక్టు ఇంజనీర్లు, మెషీన్ ఆపరేటర్లు, కార్మికులు చేరుకున్నారు. ఉదయం 8.30 గంటల సమయంలో టన్నెల్‌లో నీటి ఊట పెరిగింది. దీనితో మట్టి వదులుగా మారి.. సొరంగం గోడలకు రక్షణగా లేర్పాటు చేసిన రాక్‌బోల్ట్, కాంక్రీట్ సెగ్మెంట్లు ఊడిపోయాయి. పైకప్పు నుంచి మట్టి, రాళ్లు కుప్పకూలాయి. ఒక్కసారిగా భారీ శబ్దం వినిపించడంతో.. టీబీఎం మెషీన్‌కు ఇవతలి వైపున్న 50 మంది వరకు కార్మికులు సొరంగం నుంచి బయటికి పరుగులు తీశారు. మెషీన్‌కు అవతలి వైపున్న 8 మంది మాత్రం మట్టి, రాళ్లు, శిథిలాల వెనుక చిక్కుకుపోయారు. టన్నెల్‌లో సుమారు 200 మీటర్ల వరకు పైకప్పు శిథిలాలు కూలినట్టు సమాచారం. వేగంగా సహాయక చర్యలు చేపట్టినా...: సొరంగం పైకప్పు కూలిన విషయం తెలిసిన వెంటనే.. లోపల చిక్కుకుపోయిన వారిని కాపాడేందుకు అధికారులు రెస్క్యూ ఆపరేషన్ చేపట్టారు. పైకప్పు కూలిపడటంతో జనరేటర్ వైర్లు తెగిపోవడంతో సొరంగం మొత్తం అంధకారం ఆవహించింది. పైగా 14 కిలోమీటర్ల లోపల ఘటన జరగడం, నీటి ఊట ఉధృతి పెరగడం, శిథిలాలు, బురదతో నిండిపోవడంతో రెస్క్యూ ఆపరేషన్‌కు ఇబ్బందిగా మారింది. ఈ సొరంగానికి ఇన్‌లెట్ తప్ప ఎక్కడా ఆడిట్ టన్నెళ్లు, ఎస్కేప్ టన్నెళ్లు లేవు. దీనితో ఒక్క మార్గం నుంచే లోపలికి వెళ్లి సహాయక చర్యలు చేపట్టాల్సిన పరిస్థితి నెలకొంది. శనివారం సాయంత్రానికి సుమారు 150 మంది ఎన్డీఆర్‌ఎఫ్, ఎస్డీఆర్‌ఎఫ్ సిబ్బంది, అగ్నిమాపక సిబ్బంది, సింగరేణి రెస్క్యూ సిబ్బంది ఘటనా స్థలికి చేరుకుని సహాయక చర్యలను ముమ్మరం చేశారు. ఆదివారం ఉదయానికి ఆర్మీ బృందాలు సైతం చేరుకుని సహాయక చర్యల్లో పాల్గొననున్నాయి. సొరంగం ప్రమాదం విషయం తెలిసిన వెంటనే మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, జూపల్లి కృష్ణారావు, ఉన్నతాధికారులు ప్రత్యేక హెలికాప్టర్‌లో ఘటనా స్థలానికి చేరుకున్నారు. ప్రమాదం జరిగిన తీరుపై ఆరా తీశారు. సహాయక చర్యలను పరిశీలించారు. నాగర్‌కర్నూల్ కలెక్టర్ బదావత్ సంతోష్, నల్లగొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఎస్పీ శరత్‌చంద్ర పవార్ తదితరులు క్షేత్రస్థాయిలో రెస్క్యూ ఆపరేషన్ పనులను పర్యవేక్షిస్తున్నారు. ఎస్‌ఎల్‌బీసీ సొరంగం ప్రమాదంపై కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. సంబంధిత అధికారులతో మాట్లాడి ఘటనపై ఆరా తీశారు. అనంతరం కేంద్ర హోం మంత్రి అమిత్ షాతో మాట్లాడిన కిషన్‌రెడ్డి.. ఎన్డీఆర్‌ఎఫ్ బలగాలను పంపించాలని, కేంద్రం నుంచి అన్నిరకాల సహాయం అందించాలని కోరారు. అమిత్ షా సానుకూలంగా స్పందించారని.. హైదరాబాద్ నుంచి ఒకటి, విజయవాడ నుంచి 3 ఎన్డీఆర్‌ఎఫ్ బృందాలను ప్రమాద స్థలానికి పంపారని కిషన్‌రెడ్డి తెలిపారు. ఇక సొరంగం ప్రమాదంపై కేంద్ర మంత్రి బండి సంజయ్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఘటనపై పూర్తిస్థాయి విచారణ చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.

### శరవేగంగా సహాయక చర్యలు: సీఎం రేవంత్

సొరంగం ప్రమాదంలో చిక్కుకున్న వారిని కాపాడేందుకు సహాయక చర్యల ను వేగవంతం చేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించారు. గాయపడిన కార్మికులకు మెరుగైన వైద్యం అందించాలని అధికారులకు సూచించా రు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. జిల్లా కలెక్టర్, ఎస్పీ, అగ్నిమాపక, హైడ్రా, ఇరిగేషన్ అధికారులు వెంటనే ఘటనా స్థలికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఎప్పటికప్పుడు అక్కడి పరిస్థితిని తనకు తెలియజేయాలని స్పష్టం చేశారు. ఇక ఈ అంశంపై శనివారం రాత్రి నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, ఆ శాఖ ఉన్నతాధికారులతో సీఎం రేవంత్ సమీక్షించారు. ప్రమాదం ఘటన, సహాయక చర్యల పరిస్థితి, ఇతర అంశాలను సీఎంకు మంత్రి ఉత్తమ్ వివరించారు.

## అమరావతి నిర్మాణ పనులకు ముహూర్తం ఖరారు

(మొదటి పేజీ తరువాయి)

మార్చి 15 నుంచి రాజధాని పనులు ప్రారంభంకానున్నట్లు వెల్లడించింది. . ఏప్రిల్ మొదటి వారం నుంచి అమరావతిలో 30 వేల మంది కార్మికులు పనులు చేస్తారని అధికారులు చెబుతున్నారు. ఎన్నికల కమిషన్ ఆదేశాలతో టెండర్లు ఖరారు ఆలస్యం అయ్యింది. టెండర్లు పిలుచుకోవచ్చు కానీ ఖరారు చేయవద్దని ఈసీ స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. ఇప్పటి వరకు దాదాపు 62 పనులకు సీఆర్డీఎ, ఏడీసీ టెండర్లను పిలిచింది. సుమారు 40 వేల కోట్ల విలువైన పనులకు టెండర్ల పక్రియ కొనసాగుతోంది. మరో 11 పనులకు త్వరలో టెండర్లు పిలువనున్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాజధాని అమరావతి నిర్మాణాన్ని ప్రాధాన్య ప్రాజెక్టు తీసుకుంది. అందులో భాగంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి నారాయణ స్వయంగా అమరావతి ప్రాంతాల్లో పర్యటించి అక్కడ నిలిచిపోయిన పనులను పరిశీలించారు. తరువాత చెన్నై ఐఐటీ, హైదరాబాద్ ఐఐటీలకు చెందిన నిపుణుల బృందం అమరావతి ప్రాంతాన్ని సందర్శించారు. అమరావతిలో సెక్రటేరియెట్, అసెంబ్లీ వంటి ఐకానిక్ భవనాల పటిష్టతపై పూర్తిస్థాయిలో అధ్యయనం చేశారు. ఇక్కడ నిర్మాణాలకు ఎలాంటి డోకా లేదంటూ ఐఐటీ బృందం నివేదిక ఇచ్చింది. లాగే ఎమ్మెల్యే, ఎమ్మెల్సీల క్వార్టర్స్, ఐఏఎస్, ఐపీఎస్ భవనాలు పటిష్టంగా ఉన్నాయని రిపోర్ట్ ఇచ్చారు. దాదాపు 40 వేల కోట్లకు సంబంధించి 62 పనులపై మార్చి 15 నుంచే శ్రీకారం చుట్టనున్నారు. మిగిలిన 11 పనులకు త్వరలో టెడర్లను పూర్తి చేసి రెండున్నరేళ్లలో అమరావతి పనులను పూర్తి చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. అలాగే అమరావతిలో పేరుకుపోయిన జంగిల్ క్లియరెన్స్‌ను పూర్తిస్థాయిలో తొలగించేశారు. దీంతో నిర్మాణాలకు ఎలాంటి ఆటంకం లేకుండా శరవేగంగా పనులు ముందుకు సాగుతాయనే అభిప్రాయం సర్వత్రా వ్యక్తమవుతోంది.

## గ్రూప్-2 మెయిన్స్ అభ్యర్థుల ఆందోళన



విజయవాడ, : గ్రూప్-2 మెయిన్స్ పరీక్షలు వాయిదా వేయాలని డిమాండ్ చేస్తూ అభ్యర్థులు రాష్ట్రంలోని పలుచోట్ల ఆందోళనలు నిర్వహించారు. విజయవాడలోని ఏపీపీఎస్సీ కార్యాలయం వద్దకు వెళ్లిన అభ్యర్థులు చైర్‌పర్సన్ అనూరాధను కలిసి వినతిపత్రం ఇచ్చేందుకు యత్నించారు. పోలీసులు బారికేడ్లతో వారిని అడ్డుకున్నారు. దీంతో అభ్యర్థులు రోడ్డుపై బైఠాయించి ఆందోళన చేపట్టారు. పరీక్షలు వాయిదా వేయాలని నినాదాలు చేశారు. గత ప్రభుత్వం ఇచ్చిన నోటిఫికేషన్‌లోని రోస్టర్ విధానంలో ఉన్న తప్పులను సవరించాలని కోరుతున్నా.. అధికారులు స్పందించడం లేదని అన్నారు. ఈ విధానంలో పరీక్షలు నిర్వహిస్తే, ఎంపికైన అభ్యర్థులు భవిష్యత్తులో న్యాయపరమైన ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని తెలిపారు. దీనిపై ప్రభుత్వం సానుకూలంగా స్పందించి, పరీక్షను వాయిదా వేయమని కోరిందని.. అయితే ఏపీపీఎస్సీ చైర్‌పర్సన్ మొండి వైఖరి అవలంభిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అభ్యర్థుల అభ్యర్థనతో కొందరిని పోలీసులు ఏపీపీఎస్సీ కార్యాలయానికి తీసుకువెళ్లగా.. అధికారులకు వినతిపత్రం అందజేశారు. రోస్టర్ విధానంలో సవరణలు చేసిన తర్వాతే పరీక్ష నిర్వహించాలని డిమాండ్ చేస్తూ శనివారం రాత్రి వందల మంది అభ్యర్థులు విశాఖపట్నంలోని ఇసుక తోట జంక్షన్‌లో జాతీయ రహదారిపై బైఠాయించారు. సాయంత్రం 6 గంటల సమయంలో ఎంవీపీ కాలనీలోని సర్కిల్ వద్ద ఆందోళనకు దిగారు.

## సొరంగ ప్రమాదానికి బాధ్యత రేవంత్‌దే



వదిలేయడం, నాణ్యతా ప్రమాణాల విషయంలో పూర్తిగా రాజీపడటం వల్లే ఇలాంటి ఘటనలు జరుగు తున్నాయని ఆరోపించారు. చిక్కుకుపోయిన కార్మికులను క్షేమంగా బయటకు తీసుకువచ్చేందుకు యుద్ధప్రాతిపదికన సహాయక చర్యలు చేపట్టాలన్నారు. ప్రమాదంలో గాయపడిన క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలన్నారు. భవిష్యత్తులో ఇలాంటి దుర్ఘటనలు జరగకుండా రాష్ట్ర ప్రభుత్వం నిబంధనల మేరకు పనులు జరిగేలా చూడాలని డిమాండ్ చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా ఒక బ్యారేజీలో కేవలం పిల్లర్ కుంగితే నానా హంగామా చేసిన కాంగ్రెస్ నేతలు.. వారి హయాంలో జరుగుతున్న వరుస వైఫల్యాలపై ఏమంటారని ప్రశ్నించారు. సుంకిశాల ప్రమాదంలో గుత్తేదారును కాపాడేందుకు వాస్తవాలు దాచి పెట్టిన ప్రభుత్వం.. కనీసం ఎస్‌ఎల్‌బీసీ ఘటనలో పారదర్శకంగా దర్యాప్తు జరిపి ప్రమాదానికి గల కారణాలను బయటపెట్టాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. కోట్లాది రూపాయల ప్రజాధనంతో చేపడుతున్న ఎస్‌ఎల్‌బీసీ సొరంగం కూలిపోవడం కాంగ్రెస్ సర్కార్ అసమర్థతకు, చేతగాని తనానికి నిదర్శనం అని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు ధ్వజమెత్తారు. చేయక చేయక ఒక ప్రాజెక్టు పనులు మొదలుపెట్టి ఆరంభంలోనే అంతం చేసిన ఘనత కాంగ్రెస్ పాలకులదే అని విమర్శించారు. మొన్న సుంకిశాలలో రీటైనింగ్ వాల్ కూలిన ఘటన, నేడు ఎస్‌ఎల్‌బీసీ సొరంగం కుప్ప కూలడం కాంగ్రెస్ కమిషన్ సర్కారు వైఫల్యానికి నిదర్శనం అని హరీశ్‌రావు విమర్శించారు. ఈ ఘటనకు పూర్తి బాధ్యత ప్రభుత్వానిదే. గత నాలుగు రోజులుగా కొద్దికొద్దిగా మట్టి కూలుతున్నదనీ గుర్తించినప్పటికి ఎలాంటి ముందస్తు జాగ్రత్తలు తీసుకోకపోవడం రేవంత్ సర్కార్ నిర్లక్ష్యమేనని హరీశ్‌రావు పేర్కొన్నారు. ఈ ప్రమాదంలో ఏడుగురు కార్మికులు తీవ్రంగా గాయపడగా, మరికొంత మంది కార్మికులు లోపల ఉన్నట్లు తెలుస్తుంది. వారిని క్షేమంగా బయటకు తీసుకువచ్చేందుకు యుద్ధప్రాతిపదికన సహాయక చర్యలు చేపట్టాలి. ఈ ప్రమాదంలో గాయపడిన క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించి వారి ప్రాణాలు కాపాడాలి. డీ వాటరింగ్ చేసి, వెంటనే విద్యుత్ పునరుద్ధరించి, శిథిలాలను తొలగించి కార్మికులను వెంటనే బయటకు తీసుకురావాలి. నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ వెంటనే ఈ ఘటనపై దర్యాప్తు చేయాలని డిమాండ్ చేస్తున్నాం అని హరీశ్‌రావు పేర్కొన్నారు.

3
సామాన్యుడి ఆయుధం
అస్త్రం
T/AP/2024/0304/1072/41
ANDHRA PRADESH
prajalaastram999@gmail.com
ప్రకాశం - బాపట్ల
ఆదివారం 23 -2-2025

# కేంద్ర బడ్జెట్ పై మండిపడ్డ వామపక్షాలు

**కందుకూరు అస్త్రం ప్రతినిధి :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ పై వామపక్షాలు మండిపడ్డాయి. స్థానిక పోస్ట్ ఆఫీస్ సెంటర్లో వామపక్షాలు సిపిఐ,సిపిఎం, సిపిఎంఎల్ డెమోక్రసీ ల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ మన పక్క రాష్ట్రమైన తమిళనాడుకు చెందిన వారని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి కోడలని అయినా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఇచ్చే బడ్జెట్లో దారుణంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలను మోసం చేయడం ఎంతవరకు న్యాయమని వారు విమర్శించారు. పెరుగుతున్న ధరల ప్రకారం ఆదాయం తక్కువ ఇస్తూ పలు రకాల పనులతో జనాలను రాష్ట్ర ప్రభుత్వాలు పట్టిపీడిస్తున్నాయని వారు మండిపడ్డారు. వ్యవసాయ ఉత్పత్తులకు కనీసం మద్యతరగ చట్టబద్ధమైన హామీ కల్పించి వ్యవసాయ మార్కెట్ జాతీయ విధానము ఉపసంహరించుకోవాలని, మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి కేటాయింపుల 50% పెంచాలని, పట్టణ ఉపాధి




హామీ చట్టాన్ని కూడా ప్రవేశపెట్టాలని, వృద్ధాప్యంలో ఇతర సామాజిక భద్రత ప్రయోజనాల కోసం కేంద్రం కేటాయింపులు పెంచాలని వారు తదితర అంశాలపై డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పి.మాలకొండయ్య, సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి బి. సురేష్ బాబు, సిపిఎం నాయకులు ఎస్ఎ గౌస్, ఏఐటియుసి నియోజకవర్గ అధ్యక్ష, కార్యదర్శులు కే.మురళి, వై.ఆనందమోహన్, సి ఐ టి యు నాయకురాలు సల్మా, సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్కే హుస్సేన్, సిపిఐ నాయకులు బొల్లోజుల బాల బ్రహ్మాచారి, నీలిశెట్టి నరసయ్య, కోటేశ్వరరావు, ద్రోణాదుల ఆదినారాయణ, ఉప్పుటూరి మాధవరావు, సిపిఎం నాయకులు మున్ని, రాయుడు, సిపిఎంఎల్ డెమోక్రసీ నాయకులు మోహన్ నాయకులు పాల్గొన్నారు.



# తల్లితండ్రులకు సత్కారం

## హృదయాలను కరిగించిన ఫ్యామిలి గ్లోరి

**కందుకూరు అస్త్రం ప్రతినిది:** కందుకూరు టౌన్ లోని కోటారెడ్డి నగర్ లో ఉన్న శ్రీ చైతన్య ఉన్నత పాఠశాల లో శనివారం ఫ్యామిలి గ్లోరి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు తమ తల్లితండ్రులను సత్కరించి వారి పై తమకున్న ప్రేమను చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో పలువురు తల్లితండ్రులు తమ బిడ్డల ఆప్యాయత కు భావోద్వేగానికి లోనై తమ బిడ్డలను గుండెలకు హత్తుకున్న సన్నివేశాలు మానవీయ సంబంధాలు ప్రస్ఫుటింప చేసాయి. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి సురేష్ అకడమిక్ డీన్ జి.బ్రహ్మయ్య సి - బ్యాచ్ ఇన్చార్జ్ శివయ్య ఫ్యామిలి గ్లోరి పై వివరించారు.విద్యార్థులు కష్టపడి చదివి ఉత్తమ ఫలితాలతో పాఠశాలకు , తల్లితండ్రులకు పేరు ప్రఖ్యాతులు సంపాదించిపెట్టి నవ సమాజ నిర్మాణానికి బలమైన శక్తులు గా ఎదగాలని ఆకాంక్షించారు.అనంతరం పలువురు తల్లితండ్రులు తమ అనుభవాలను పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ అనిల్ కుమార్ కో-ఆర్డినేటర్ శ్రీనివాసులు ఏవో సురేష్ నాయిడు,ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# సింగరాయకొండ దేవాదాయ శాఖ ఈవో కృష్ణవేణి కు షోకాజ్


## అధికారుల నిర్లక్ష్యంపై తీవ్ర అసంతృప్తి

**సింగరాయకొండ: అస్త్రం ప్రతినిధి** : సింగరాయకొండ శ్రీ శ్రీ శ్రీ వరాహ లక్ష్మీ నారసింహ స్వామివారి దేవస్థానం కార్యనిర్వహణాధికారి (ఈవో) కృష్ణవేణిపై దేవాదాయ ధర్మాదాయ శాఖ సహాయ కమిషనర్ పానకాల రావు షోకాజ్ నోటీసు జారీ చేశారు.



**దేవాదాయ భూమి పరిరక్షణలో అధికారుల నిర్లక్ష్యం**

సింగరాయకొండకు చెందిన సూరపోగు మోజెస్ జిల్లా కలెక్టర్ గ్రీవెన్స్ సెల్‌లో చేసిన ఫిర్యాదు మేరకు దేవాదాయ ధర్మాదాయ శాఖ స్పందించింది.సింగరాయకొండ సర్వే నంబరు 605/ఎ లోని 12 సెంట్ల దేవాదాయ భూమిని ఆక్రమణదారుల నుండి రక్షించాల్సిందిగాఉన్నతాధికారులు ఇప్పటికే ఆదేశాలు ఇచ్చారు. అయితే, సంబంధిత ఈవో ఆదేశాలను బేఖాతర్ చేయడంతో అధికారులు ఆగ్రహం వ్యక్తం చేశారు.శాఖా పరమైన చర్యలకు ఉపక్రమించిన దేవాదాయ ధర్మాదాయ శాఖదేవాదాయ భూమి ఆక్రమణదారుల వద్ద నుంచి తిరిగి పొందడానికి తగిన రక్షణ చర్యలు తీసుకోవాలని పలు మార్లు సూచించినప్పటికీ, ఈవో కృష్ణవేణిస్పందించకపోవడం తో షోకాజ్ నోటీసు జారీ చేసినట్లు సహాయ కమిషనర్ పేర్కొన్నారు. భూమి పరిరక్షణ విషయంలో అధికారుల ఉదాసీన వైఖరి పట్ల శాఖ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు



**సమాధానం లేకుంటే కఠిన చర్యలు తప్పవు**

సంబంధిత ఈవో షోకాజ్ నోటీసుకు తగిన సమాధానం ఇవ్వకపోయినా, లేదా భూమిని రక్షించేందుకు తగిన చర్యలు తీసుకోకపోయినా, శాఖా పరమైన కఠిన చర్యలు తీసుకోకుండా ఉండలేమని అధికారుల స్పష్టం చేశారు

**దేవాదాయ భూముల పరిరక్షణలో రాజకీయ వత్తిళ్లు?**

కోట్ల విలువైన దేవాదాయ భూమిపై ఆక్రమణదారుల పైరవీలు, రాజకీయ ఒత్తిళ్లు, న్యాయపరమైన జాప్యాలు సమస్యగా మారాయి. దేవాదాయ శాఖ భూముల పరిరక్షణలో అధికారులు చర్యలు తీసుకోకపోతే, ఆస్తులను కాపాడడంలో విఫలమయ్యే పరిస్థితి ఏర్పడుతుందని విశ్లేషకులుఅభిప్రాయపడుతున్నారు.



# సృజనాత్మక పెంపుదలకు శిక్షణా

## యంఇఓ లు ఆంజనేయులు, మల్లూనాయక్

**యర్రగొండపాలెం అస్త్రం ప్రతినిధి::** మండలం లోని జిహెచ్ యస్ లో జరుగుతున్న జ్ఞాన జ్యోతి శిక్షణా తరగతులు 4 వ రోజు కార్యక్రమాలు ఉల్లాసంగా ఉత్సాహంగా టియల్ యమ్ తయారీ ద్వారా సృజనాత్మకంగా జరిగినట్లు యంఇఓ ఆంజనేయులుతెలిపారు.చిన్నారులకు వారి వయసు , మేధోసంపత్తికి అనుగుణంగా , వారిలో సృజనాత్మకత పెంపుదలకు వీలుగా ఆటలు పాటలతో అంగన్ వాడీల కార్యక్రమాలు జరిగాయ న్నారు.వారికివ్వబడిన టి యల్ యమ్ తయారీలో చక్కని ప్రతిభను ప్రదర్శించారన్నారు.మరోయంఇఓ మల్లూనాయక్ మాట్లాడుతూ అంగన్ వాడీలు మంచి ప్రతిభ కనబరుస్తూ మంచి టి యల్ యమ్ చేయటంలోకృత్యాధారితంగా , జట్టు కృత్యాలు చక్కగా దోహదం చేస్తాయన్నారు.కోర్సు డైరెక్టర్ రమాదేవి పాఠశాలలో పిల్లలకు తర్ఫీదునివ్వటానికి , వారిలో సృజనాత్మకత పెంపుదలకు శిక్షణాకార్యక్రమాలు ఉపయౌగించుకోవాలని , మీలో దాగివున్న సృజనాత్మకత బయటకు రావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఆర్ పి లు సూపర్ వైజర్లు పద్మజ, సుజాత ఉపాధ్యాయులు లక్ష్మీనారాయణ , మల్లికార్జునరెడ్డి %డ% శ్రీ వినయ్ చక్కని మార్గదర్శకత్వంతో తరగతులు ఉత్సాహంగా నిర్వహిస్తున్నారని కొనియాడారు.టి యవ్ యమ్ మేళా లోరూమ్ 1 %డ% 2 లలో భాషాభివృద్ధి కి చెందిన టీం ల వారు ఉత్తమ టియల్ యమ్ లు రూపొందించి బహుమతులు గెలుచుకున్నారు. గెలుపొందిన టీం సభ్యులకు యంఇఓలు బహుమతులు అందజేశారు





# వేసవిలో విద్యుత్ సమస్యలు లేకుండా చర్యలు

## మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్

**కనిగిరి అస్త్రం ప్రతినిధి:** రానున్న వేసవికాలం దృష్ట్యా విద్యుత్ సమస్యలకు అవకాశం లేకుండా చర్యలుతీసుకుంటామని కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ అన్నారు.శనివారం కనిగిరి పట్టణంలోని సమస్యలు పరిస్కారంలో భాగంగా అయన పర్యటించ్చారు. ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ చాలా కాలంగా సాయి నగర్ ప్రాంతంలో విద్యుత్ లో ఓల్టేజి తో ప్రజలు బాధపడుతున్నారని అందుకు పరిష్కారంగా ఆ ప్రాంతంలో కొత్త ట్రాన్స్ఫారం కోరకు పెట్టేందుకు చర్యలు చేసుకుంటున్నామని తెలిపారు.ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటుకు స్థలం సేకరణ వార్డులో చైర్మన్ పర్యటించి స్థలమును గుర్తించారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ ఏఇ పవన్ కుమార్, జూనియర్ లైన్ మ్యాన్ కరీముల్లా,రాష్ట్ర వికలాంగుల హక్కులు వేదిక అధ్యక్షులు ధూళిపాళ్ల మల్లికార్జునరావు, న్యాయవాది విజయకుమార్ పాల్గొన్నారు.

# రైతు విశిష్ట గుర్తింపు సంఖ్య నమోదు



**త్రిపురాంతకం అస్త్రం ప్రతినిధి:** మండలం లోని దూపాడు లో వ్యవసాయ శాఖ ప్రకాశం జిల్లా భారత ప్రభుత్వం సమన్వయంతో రాష్ట్ర వ్యవసాయ శాఖ చేపడుతున్న బృహత్తర కార్యక్రమం రైతు విశిష్ట గుర్తింపు సంఖ్య నమోదు కార్యక్రమం క్యాంపెయిన్ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో దూపాడు గ్రామ సర్పంచ్ ఎనిబెర అనూష పాల్గొన్నారు. ఈ సందర్భంగా అనూష మాట్లాడుతూ భూమి గల ప్రతి రైతుకు ఒక ప్రత్యేక గుర్తింపు సంఖ్యను ఇవ్వడం ద్వారా వ్యవసాయ సేవలు సులభతరం చేసి పారదర్శకంగా మరింత అందుబాటులోకి తీసుకురావడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం అన్నారు.మండల వ్యవసాయ అధికారి కే నీరజ మాట్లాడుతూ రైతు సోదరులందరూ ప్రభుత్వం నుంచి అందుతున్నటువంటి పీఎం కిసాన్ ,పెట్టుబడి సాయం ,పంటల బీమా, రాయితీపై సూక్ష్మ పోషకాలు, అన్నదాత సుఖీభవ ,రాయితీపై వ్యవసాయ యంత్ర పరికరాలు, పంట రుణాలపై వడ్డీ రాయితీ ,సూక్ష్మ సేద్యంపై రాయితీ మొదలైనటువంటి పథకాలు పొందాలంటే కచ్చితంగా 11 అంకెల విశిష్ట సంఖ్య నమోదు చేసుకొని ఉండాలని సూచించారు.దీనికిగాను పొలం ఉన్న ప్రతి రైతు ఆధార్ కార్డు లింక్ చేయబడిన ఫోన్ పట్టాదారుని పాస్ బుక్ తీసుకొని మీ గ్రామ రైతు సేవ కేంద్ర సిబ్బందిని సంప్రదించినట్లయితే మీకు రైతు విశిష్ట గుర్తింపు సంఖ్య నమోదు చేస్తారని తెలిపారు.రైతులందరూ ఈ అవకాశాన్ని ఉపయోగించుకొని లబ్ధి పొందాలని సూచించారు.ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది, వ్యవసాయ శాఖ సిబ్బంది, గ్రామ రైతులు పాల్గొన్నారు.

# కనిగిరి డయాలసిస్ కు 2 ఫ్రెజనీస్ మిషన్లు

## కొత్త మిషన్లతో అదనంగా మరో 10 మందికి డయాలసిస్

**కనిగిరి : అస్త్రం న్యూస్:** ప్రభుత్వాసుపత్రిలో అత్యాధునిక వైద్యం అందించేందుకు ఎమ్మెల్యే %ఐతీ%. ముక్కు ఉగ్రనరసింహారెడ్డి నిరంతరం కృషి చేస్తున్నారు. ఇందులో



భాగంగా, శనివారం డయాలసిస్ సెంటర్‌కు రెండు కొత్త ఫ్రెజనీస్ మిషన్లు అందుబాటులోకి వచ్చాయి.ఈ ఫ్రెజనీస్ మిషన్ల సహాయంతో ప్రస్తుతం అందిస్తున్న డయాలసిస్ సేవలను మరింత విస్తరించేందుకు అవకాశం లభించింది. రోజూ డయాలసిస్ చేయించుకునే రోగుల సంఖ్యలో అదనంగా మరో 10 మందికి ఈ సదుపాయం అందనుంది. ఈ విషయాన్ని డయాలసిస్ సెంటర్ మేనేజర్ విజయ్ వెల్లడించారు. ఈ సందర్భంగా డయాలసిస్ సెంటర్ విజయ్ మాట్లాడుతూ శాసనసభ్యులు ముక్కు ఉగ్రనరసింహారెడ్డి ప్రభుత్వాసుపత్రిలో మెరుగైన వైద్యం అందించేందుకు అహర్నిశలు కృషి చేస్తున్నారని, ప్రజల ఆరోగ్య సంక్షేమం కోసం ఆయన చిత్తశుద్ధితో పనిచేస్తున్నారని ఆయన తెలిపారు. ఈ నూతన డయాలసిస్ మిషన్లతో మరింత మంది రోగులకు ప్రయోజనం కలగనున్నదని పేర్కొన్నారు

సామాన్యుడి ఆయుధం
T/AP/2024/0304/1072/41
4
అస్త్రం
ANDHRA PRADESH
prajalaastram999@gmail.com
తెలంగాణ
ఆదివారం 23-2-2025

# పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రీఎంబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలి...

## విద్యాశాఖ మంత్రిని వెంటనే కేటాయించాలి

## ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష,కార్యదర్శి కుర్ర రాకేష్, మంద అనిల్ కుమార్



**అస్త్రం ప్రతినిధి రాజన్న సిరిసిల్ల :** ఏఐఎస్ఎఫ్ (అఖిల భారత విద్యార్థి సమాఖ్య జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశం సుభాష్ నగర్ లోని ఏఐఎస్ఎఫ్ కార్యాలయంలో నిర్వహించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఏ ఐ ఎస్ ఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శి కుర్ర రాకేష్, మంద అనిల్ కుమార్ మాట్లాడుతూ విద్యారంగ సమస్యలు పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం తీవ్రంగా విఫలమైందని అధికారంలోకి వచ్చి సంవత్సరం గడుస్తున్న ఇప్పటివరకు విద్యాశాఖకు మంత్రిని కేటాయించకపోవడం సిగ్గుచేటని అన్నారు. పెండింగ్లో స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ ఎనిమిది వేల కోట్ల రూపాయలు ఫీజులు బకాయిలు ఉన్నాయని వాటిని విడుదల చేయకపోవడం వల్ల పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థులు మరియు యాజమాన్యాలు సైతం తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని అన్నారు గురుకులాలలో విద్యార్థులు సమస్యలతో సతమతమవుతున్నారని పెంచిన మెస్ కాస్మోటిక్ చార్జీలను అనుగుణంగా మెనూ ప్రకారం భోజనం పెట్టాలి. అదేవిధంగా రాజన్న సిరిసిల్ల జిల్లాలో దళిత,గిరిజన విద్యార్థులు అధికంగా ఉన్నారు కావున వారికి కావలసిన మౌలిక వసతులను ప్రభుత్వం సమకూర్చాలని అన్నారు. అలాగే రాష్ట్రవ్యాప్తంగా కార్పొరేటు కళాశాలలకు ప్రభుత్వం కొమ్ముకాస్తున్నట్టుగా కనిపిస్తుంది. అధికంగా ఫీజులు తీసుకుంటున్న కార్పొరేటు యాజమాన్యాలపై చర్యలు తీసుకొని విద్యార్థులకు న్యాయం చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేస్తా ఉన్నాం. జిల్లా వ్యాప్తంగా చాలా మండలలకు పై చదువులు నిమిత్తం వెళ్తున్న తరుణంలో బస్సు లేక చదువులకు దూరం అవుతున్న పరిస్థితి ఉంది. భవిష్యత్తులో విద్యార్థుల పక్షాన ఏఐఎస్ఎఫ్ నిరంతరం ఉద్యమిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు పెండాల ఆదిత్య, మల్యాల శ్రీజ, పెంట భారత్, సహాయ కార్యదర్శులు పుట్టి సాత్విక్, దొంతి అరుణ్ మరియు ఈశ్వర్, నిశాత్,యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.





## ఎంపియుపిఎస్ ఆర్ అండ్ ఆర్ వన్ పాఠశాలకు ఫర్నిచర్ అందజేత

### అనంతోజ్ లాస్య (భార్గవి) శ్రీనివాస్

**అస్త్రం ప్రతినిధి:గజ్వేల్:** ఎంపియుపిఎస్ ఆర్ అండ్ ఆర్ వన్ పాఠశాలకు బీరువా, ఫర్నిచర్, చైర్స్ అందజేత. సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణం లోని ఆర్ అండ్ ఆర్ కాలనీ పల్లెపహాడ్ పాఠశాలలో ఇంతకు ముందు ఆరవ తరగతి వరకు చదువుకున్న అనంతోజ్ లాస్య (భార్గవి) శ్రీనివాస్ సాఫ్ట్వేర్ ఉద్యోగం చేస్తూ తాను చదువుకున్న పాఠశాలకు ఏ విధంగానైనా సహాయం చెయ్యాలని అనుకోని జనవరి 26 నాడు పాఠశాలను సందర్శించి పాఠశాలలో ఉపాధ్యాయులకు బుక్స్, రిజిస్టర్ పెట్టుకోవడానికి క్లాస్ రూమ్ లలో ఫర్నిచర్స్ లేవని శనివారం బీరువా, 7 టేబుల్స్, ఏడు చైర్స్ అందివ్వడం జరిగింది. ప్రధానోపాధ్యాయుడు మహాదేవుని భాస్కర్ మాట్లాడుతు మేము పడుతున్న మా బాధలు చూసి ముందుకొచ్చి సహకరించిన లాస్య (భార్గవి) శ్రీనివాస్ కి చిరు సన్మానం చేసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ కొక్కొండ శ్రీనివాస్ మాట్లాడుతూ మా గ్రామం మల్లన్న సాగర్ లో ముంపునకు గురికాక ముందు పాఠశాలలో ఉపాధ్యాయులకు విద్యార్థులకు ఎన్నో సౌకర్యాలు ఉండేవి అని అన్నారు. ఇప్పుడున్న పాఠశాల ఎంతో విశాలంగా నిర్మించారు కానీ సౌకర్యాలు మాత్రం మర్చిపోయారని అన్నారు. ఈ స్కూల్లో సెవెంత్ వరకు ఉన్నా పూర్తిస్థాయిలో ఉపాధ్యాయులు లేకపోవడం వల్ల విద్యార్థులు చాలా నష్టపోతున్నారని అన్నారు. ఇంక ఇద్దరు ఉపాధ్యాయుల్ని అందించాలని జిల్లా ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్ ని కోరుతున్నాము . ఈ స్కూల్లో చదువుకొని ఎంతోమంది విద్యార్థులు ఉన్నతంగా ఎదిగి మంచి ప్రయోజకులు అయినారు. మీరు కూడా పాఠశాలకు తోచిన సహాయం చేయడానికి ముందుకు రావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, మంజుల, ఆర్ రేణుక, ఎం ప్రభావతి, బి గీతా మాధురి, సిహెచ్ శ్వేత, శ్రీకరి, సి అర్ పి చంద్రశేఖర్, సిరిమిళ్ళ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులపై రాష్ట్ర ప్రభుత్వం వివక్షత చూపుతుంది

### - యూరియా కొరత లేకుండా చూడాలి.

### యూరియాను బ్లాక్ దందాను నివారించాలి



అస్త్రం ప్రతినిధి:కరీంనగర్: జిల్లాలో యూరియా దొరక్క రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి బండారి శేఖర్ ఒక ప్రకటనలో అన్నారు. రైతుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని విమర్శించారు. యూరియా కోసం రైతులు రోజుల తరపడి ఎదురుచూడాల్సిన పరిస్థి ఏర్పడిందని అన్నారు. రైతులే రోడ్ల మీదకు వచ్చి ఆందోళన చేస్తుంటే ప్రభుత్వం యంత్రాంగం కండ్లు మూసుకొని గాడిదపండ్లు తోముతుందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు వెనకటి రోజులను చూపిస్తుందని విమర్శించారు. యూరియా కొరత జిల్లా అంతట నెలకొందని ప్రభుత్వ యంత్రాంగం మొద్దు నిద్రలో, మాములు మత్తులో తులుతుందని ఆరోపించారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న వ్యవసాయశాఖ అధికారులు, పెర్టిలైజర్ షాప్ యాజమాన్యాలు కుమ్మక్కు అయ్యి యూరియా కొరతను సృష్టించి బ్లాక్ లో ఎక్కువ రెట్లకు విక్రాయిస్తున్నారని ఆరోపించారు. యూరియాను బ్లాక్ చేయకుండా కొరత లేకుండా రైతులకు అవసరాలకు అనుగుణంగా సరఫరా చేయాలనీ డిమాండ్ చేశారు. లేని యెడల ఏఐఎఫ్ బి ఆధ్వర్యంలో రైతులతో కలసి ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు.

## పెళ్లి మంటపంలో విషాదం

### గుండెపోటుతో పెళ్లికూతురు తండ్రి మరణం

**కామారెడ్డి:** కాళ్లు కడిగి బిడ్డ కన్యాదానం చేయాల్సిన తండ్రి..అప్పటివరకు హుషారుగా పెండ్లి పనుల్లో మునిగి తేలాడు..బంధువులను ఆహ్వానించారు. కళ్యాణ మండప మంతా కలియ తిరిగి పెళ్లి పనులు చూసుకున్నాడు. అయితే ఇంతలోనే గుండెపోటు..అప్పటివరకు హుషారుగా తిరిగిన వ్యక్తి కుప్ప కూలాడు. కామారెడ్డి జిల్లాలో తీవ్ర విషాదం నెలకొంది. కన్న కూతురు పెండ్లి జరుగుతుండగా.. పెండ్లి మండపంలోనే గుండెపోటుతో కుప్పకూలిపోయాడు ఓతండ్రి. ఆస్పత్రికి తరలించినా ఫలితం లేకుండా పోయింది. దీంతో పెండ్లి ఇంట్లో విషాదం నెలకొంది. భిక్కనూరు మండలం రామేశ్వర్ పల్లికి చెందిన కుడిక్యాల బాలచంద్రం (54) గుండెపోటుతో మృతిచెందారు. జిల్లా కేంద్రంలోని హౌజింగ్ బోర్డు కాలనీలో నివసిస్తున్న బాలచంద్రం..శుక్రవారం (ఫిబ్రవరి 21) న తన పెద్ద బిడ్డ మహాలక్ష్మీ పెండ్లి స్థానిక ఫంక్షన్ హాల్ లో నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేశారు.. కుటుంభసభ్యులు, బంధువులు అందరూ పెండ్లి మండపం చేరుకున్నారు. పెళ్లి తంతు మొదలైంది. తాళికట్టే కొద్ది సమయానికి ముందు బాలచంద్రం ఒక్కసారిగా కుప్పకూలిపోయాడు. చికిత్సకోసం బాలచంద్రాన్ని ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు కుటుంబసభ్యులు. బాలచంద్రానికి సీపీఆర్ చేసి పరీక్షించారు డాక్టర్లు.. అప్పటికే గుండెపోటుతో చనిపోయినట్లు నిర్ధారించారు.



## బండి సంజయ్ పై ఎన్నికల ఉల్లంఘన కింద కేసు నమోదు చేయాలి

### పట్టభద్రులను అవమానపరిచిన బండి సంజయ్

### సిపిఐ నగర కార్యదర్శి కసిరెడ్డి సురేందర్ రెడ్డి సహాయ కార్యదర్శి పైడిపల్లి రాజు.

అస్త్రం ప్రతినిధి కరీంనగర్ పట్టబధ్రుల ఎమ్మెల్సీ స్థానానికి జరుగుతున్న ఎన్నికల వేళ వారి కార్యకర్తల ఎన్నికల సభలో బండి సంజయ్ కాంగ్రెస్ అభ్యర్థి ఒక్క ఓటుకు 7000 పంచుతున్నాడని పట్టభద్రులను అవమానపరిచే విధంగా మాట్లాడడం పట్ల సిపిఐ నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు.కేంద్ర హోం శాఖ మంత్రి స్థాయిలో ఉండి ప్రజలను పట్టభద్రులను తప్పుదారి పట్టిస్తున్న బండి సంజయ్ పై ఎన్నికల అధికారులు వెంటనే ఉల్లంఘన కేసు నమోదు చేయాలని వారు డిమాండ్ చేశారు.బిజెపి అభ్యర్థి ఓడిపోతాడనే భయంతో బండి సంజయ్ ఇలాంటి తప్పుడు వాక్యాలు చేయుచున్నారని డబ్బులు పంచుతున్నాడని తప్పుడు ప్రచారం చేసి ఓట్లు రాబట్టాలని ప్రయత్నం చేస్తున్నారని ఓటు కోసం ఏంత కయినా దిగజారే తత్వం బిజెపి నాయకులకు ఉందని ఇది గతంలో చూసామని వారు అన్నారు.పట్టభద్రులను అవమానపరిచే విధంగా కాంగ్రెస్ అభ్యర్థి డబ్బులు పంచుతున్నారని తప్పుడు వ్యాఖ్యలు చేయడం ఆయన అవివేకానికి నిదర్శనం అన్నారు. వెంటనే బండి సంజయ్ తన మాటలను వెనుకకు తీసుకుని పట్టబధ్రులకు క్షమాపణ చెప్పాలని కసిరెడ్డి సురేందర్ రెడ్డి, పైడిపల్లి రాజులు.శనివారంఒక సంయుక్త ప్రకటనలో డిమాండ్ చేశారు.

## ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి ని భారీ మెజార్టీతో గెలిపించగలరు



అస్త్రం ప్రతినిధి:ఇల్లంతకుంట మండల కేంద్రంలోని ఫంక్షన్ హాల్లో జరిగిన మండల ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొని రాబోయే ఉమ్మడి ఆదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్, మెదక్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎలక్షన్స్ లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వూట్కూరి నరేందర్ రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు అదేవిధంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఉద్యోగాలు, రైతు రుణమాఫీ, మరియు ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజల్లోకి విస్తృతంగా చేరవేయాలని నరేందర్ రెడ్డి 5000 మందికి ఉద్యోగాలు ఇచ్చాడని నరేందర్ రెడ్డి లాంటి నాయకుడు గెలిస్తే నిరుద్యోగులకు ఎన్నో ఉపయోగాలు ఉంటాయని మంచి వ్యక్తి అని ప్రతి ఒక్కరు కూడా మీమీ గ్రామాలలోని పట్టభద్రులకు వివరించాలని కోరిన మానకొండూర్ నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కోఆర్డినేటర్ రఘువర్ధన్ రెడ్డి మరియు మండల అధ్యక్షులు భూంపెల్లి రాఘవరెడ్డి. మాజీ ఎంపీపీ ఊట్కూరి రమణా రెడ్డి. జిల్లా అధికార ప్రతినిధి పసుల వెంకట్. అంతగిరి వినయ్, ఏ.ఎం.సి డైరెక్టర్లు, మాజీ ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు మరియు కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.



సామాన్యుడి ఆయుధం
ప్రజల అస్త్రం
T/AP/2024/0304/1072/41
తెలుగు దినపత్రిక
ANDHRA PRADESH
prajalaastram999@gmail.com
తెలంగాణ
ఆదివారం 23 -2-2025


# నిరంతర కృషి తప్పని సరి...







**చొప్పదండి, అస్త్రం, ఫిబ్రవరి 22:** చొప్పదండి కేంద్రం లోని శ్రీ చైతన్య కళాశాల విద్యార్థుల వీడ్కోలు సమావేశం వరలక్ష్మి ఫంక్షన్ హాల్ లో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరు అయినా కవి మరియు సామాజికవేత్త సామల కిరణ్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ విద్యార్థి దశ నుండే క్రమశిక్షణతో విద్య నేర్చుకోవాలని సూచించారు. ఆ తరువాత కళాశాల కరస్పాండెంట్ అమిరి రత్నాకర్ రెడ్డి మాట్లాడుతూ దేశార్థిక అభివృద్ధిలో విద్యార్థుల పాత్ర చాలా ముఖ్యమని దేశం లో పెరుగుతున్న సాంకేతిక పరిజ్ఞానం లో విద్యార్థులే కీలకమని, అందుకే తమకు ఉన్న వనరులను విద్యార్థులు సద్వినియోగ పర్చుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ అండ్ ప్రిన్సిపాల్ గుండెటి వెంకటరమణ, డైరెక్టర్స్ పంతగాని అనిల్ కుమార్, వెంగళ హరిప్రసాద్,అధ్యాపక బృందం స్వప్న, జగన్, కృపాకర్, రాజేశం, మౌనిక, రేఖ, అనూష, సతీష్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.



## శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారికి నిత్యకళ్యాణం

**మఠంపల్లి, ఫిబ్రవరి 22, అస్త్రం న్యూస్ :** సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండలం మట్టపల్లి మహాక్షేత్రం నందు శనివారం శ్రీ స్వామి వారికి నిత్య కళ్యాణం దేవాలయ అర్చకులు అద్దేపల్లి లక్ష్మణాచార్యులు, ఫణిభూషణ మంగాచార్యులు, పద్మనాభా చార్యులు, లక్ష్మీనరసింహ మూర్తి వార్లచే శాస్త్రోక్తముగా నిర్వహించబడినది. ఇట్టి కళ్యాణంలో పాల్గొన్న దంపతులు వేముల వీరాంజనేయులు, నాగమణి, మద్దెల బిక్షమయ్య అచ్చమ్మ, పాల్వాయి రాములు, పద్మావతి, శ్రీనివాసరెడ్డి వారలు పాల్గొన్నారు.

## కేంద్రమంత్రులను, రాష్ట్ర బి జె పి నేతలను కలసిన శ్రీలత రెడ్డి



**హుజుర్ నగర్, ఫిబ్రవరి 22,అస్త్రం న్యూస్ :** సూర్యాపేట జిల్లా బి జె పి అధ్యక్షురాలు గా నియమితులైన చల్ల శ్రీలత రెడ్డి శనివారం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు, కేంద్ర బొగ్గు, గనులశాఖమంత్రి జి. కిషన్ రెడ్డిని, కేంద్ర హోం శాఖ సహాయ శాఖ మంత్రి బండి సంజయ్, మల్కాగిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ ను మర్యాద పూర్వకంగా కలిసి ధన్యవాదములు తెలిపారు. జిల్లాలో పార్టీ బలోపేతం కోసం తనవంతుగా కృషి చేస్తానని అందుకు గాను తమవంతు సహాయ సహకారాలు అందించాలని కోరినట్లు ఆమె తెలిపారు.

## సిమెను మహిమ మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో విశ్వాసుల కూడిక




**హుజుర్ నగర్, ఫిబ్రవరి 22,అస్త్రం న్యూస్ :** సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ లో దైవజనుల అభిషేక, విశ్వాసుల సదస్సు సభ కార్యక్రమం సీమోను మహిమ మినస్ట్రీస్ దేవాలయంలో జరిగింది. పాతదోన బండతండకు చెందిన పాస్టర్ ప్రభుదాస్( కోటేష్ ) ఆధ్వర్యంలో దైవజనులు సంఘ సభ్యులు వందల సంఖ్యలో పాల్గొని దేవుని ఆశీర్వాదం తీసుకోవడం జరిగింది. తమిళనాడు కు చెందిన పాస్టర్ జానీరాల్ స్టీన్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు . ఈ కార్యక్రమంలో హుజూర్ నగర్ లో ఉన్న పాస్టర్లు ,రాజకీయ నాయకులు అల్లిపురం మాజీ ఎంపీటీసీ లక్ష్మి భరత్ నాయక్ పాల్గొన్నారు.



## అనంతపల్లి లో ఎమ్మెల్సీ ప్రచారం

**బోయినిపల్లి(అస్త్రం న్యూస్, ఫిబ్రవరి, 22):** రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం అనంతపల్లి గ్రామంలో ఎమ్మెల్సీ ఎలక్షన్ ప్రచారంలో భాగంగా ఎమ్మెల్యే ఆదేశాల మేరకు మండల కాంగ్రెస్ కార్యదర్శి అల్వాల ధర్మయ్య, గ్రాడ్యుయేషన్ చదువుకున్నటువంటి విద్యార్థుల ఇండ్లకు వెళ్లి ఊట్కూర్ నరేందర్ రెడ్డి,కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి కి మొదటి ప్రాధాన్యతగా ఒకటో నెంబర్ ఓటు వేయవలసిందిగా విద్యార్థులను అభ్యర్థించడమైనది. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

## తాగునీటి సమస్య తేలేత్తకుండ చెరువులు కుంటలు నింపాలని ఎమ్మెల్యేను కలిసిన రైతులు



**బోయినిపల్లి(అస్త్రం న్యూస్, ఫిబ్రవరి, 22):** రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం విలాసాగర్ గ్రామ చెరువులో రానున్న ఎండాకాలం దృష్టిలో వుంచుకొని నీటి ఎద్దడి సమస్యలతో ఇబ్బంది పడకుండా లిఫ్ట్ ద్వారా కాలువ నుండి చెరువులోకి నీరు నింపాలని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం,ని రైతుల ఆధ్వర్యంలో కోరడం జరిగింది,చొప్పదండి ఎమ్మెల్యే డా.మేడిపల్లి సత్యం, సానుకూలంగా స్పందించి రెండు రోజుల్లో నీటిని విడుదల చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది మరియు గ్రామంలో తేదీ 25 ఫిబ్రవరి నుండి జరగనున్న శ్రీశ్రీశ్రీ త్రిలింగ సంగమేశ్వర స్వామి, మహాశివరాత్రి జాతరకు కూడా గ్రామ ప్రజల ఆధ్వర్యంలో ఆహ్వానించడం జరిగింది ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ నాయకులు ఏనుగుల ప్రశాంత్ కుమార్,జూలపల్లి సంపత్ రావ్,రాష్ట్ర కురుమ సంఘం నాయకులు దయ్యాల కొమురయ్య, రైతులు ద్యావ కనకయ్య,దుమాల ఎల్లయ్య, తదితరులు పాల్గొన్నారు

## తడగొండ గ్రామంలో ఎమ్మెల్సీ ఎలక్షన్ ప్రచారం




**బోయినిపల్లి(అస్త్రం న్యూస్, ఫిబ్రవరి, 22):** రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం తడగొండ గ్రామంలో ఈ రోజు పట్టభద్రుల ఏమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా చొప్పదండి ఎమ్మెల్యే డా:మేడిపల్లి సత్యం, ఆదేశాల మేరకు ఈరోజు తడగొండ గ్రామంలో పట్టభద్రుల ఓటర్లను కలిసి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి అయిన వుట్కూరి నరేందర్ రెడ్డి,కి మొదటి ప్రాధాన్యత ఓటు వేయాల్సిందిగా విజ్ఞప్తి చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ గుడి శేఖర్ రెడ్డి గ్రామ శాఖ అధ్యక్షుడు సింగరి కేశవరెడ్డి మహ్మద్ హుస్సేన్ దయ్యాల రాజశేఖర్ రఫీ మండల నరేష్ తదితులు పాల్గొన్నారు

## కొండ పోచమ్మ గుడి రోడ్డు పనులను పరిశీలించిన గ్రామపంచాయతీరాజ్ ఏ ఈ



**బోయినిపల్లి(అస్త్రం న్యూస్, ఫిబ్రవరి, 22):** రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం కోరేం గ్రామం కొండ పోచమ్మ గుడి రోడ్డు చొప్పదండి నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ మేడిపల్లి సత్యం,ఆదేశాల మేరకు బోయినిపల్లి మండలం కోరేం గ్రామ కొండ పోచమ్మ రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించిన పంచాయతీరాజ్ డిపార్ట్మెంట్ ఏ . ఈ . రోడ్డు పనులు శర వేగంగా జరుగడంతో హర్షం వ్యక్తం చేస్తున్న కోరేం గ్రామ మరియు బోయినిపల్లి మండల ప్రజలు.

# యూరియా కోసం తప్పని తిప్పలు

### కేసిఆర్ ప్రభుత్వంలో రైతులకు ఇబ్బందులు లేకుండా సరిపడ యూరియా అందించాం..

### చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్



**చొప్పదండి, అస్త్రం, ఫిబ్రవరి 22:** యూరియా కోసం రైతుల పడిగాపులు యాసంగి పూట యూరియా కష్టాలు తీవ్రమయ్యాయి. రైతులకు కంటిమీద కునుకులేకుండా చేస్తుంది. ఇది ప్రభుత్వ నిర్లక్ష్యం.. అధికారుల పట్టింపులేమితో సొసైటీల వద్ద రోజంతా పడిగాపులు పడుతున్నా ఒక్క బస్తా కూడా దొరకడం లేదని రైతులు వాపోతున్నారు అని చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ దుయ్య బట్టారు. రైతులకు కంటిమీద కునుకులేకుండా చేస్తుంది. ప్రభుత్వ నిర్లక్ష్యం. అధికారుల పట్టింపులేమితో సొసైటీల వద్ద రోజంతా పడిగాపులు పడుతున్నా ఒక్క బస్తా కూడా దొరకడం లేదని రైతులు వాపోతున్నారు. రాష్ట్రంలో రైతులు ఉదయాన్నే సొసైటీల వద్దకు పరుగులు తీస్తూ, రోజంతా సహకార సంఘాల వద్ద పడిగాపులు కాస్తున్నా బస్తాలు దొరక్క గురువారం పలు జిల్లాలో రైతులు ఆందోళనకు గురవుతున్నారు. రైతులకు సరిపడా ఎరువులు లేకపోవడంతో, సహకార సంఘాలు, ఎరువుల దుకాణాల ఎదుట రైతులు నిరీక్షిస్తున్నారని, అందరికీ ఎరువులు అందకపోవడంతో రైతులు ఆగ్రహంతో ఉన్నారని అన్నారు. పీఏసీఎస్ గోదాం వద్ద ఆధార్, పాస్‌బుక్ జిరాక్స్‌లతో రైతన్నలు బారులు దీరాల్సి వస్తున్నదని, మళ్లీ పాతకాలం వలే ఎరువుల కోసం గంటల తరబడి నిరీక్షించాల్సిన పరిస్థితి నెలకొందని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారని, రైతులను ఇబ్బందులుకు గురి చేస్తే తప్పకుండా బిఆర్ఎస్ రైతుల పక్షాన పోరాటం చేస్తామని అయన అన్నారు.

6
సామాన్యుడి ఆయుధం
ప్రజల అస్త్రం
T/AP/2024/0304/1072/41
తెలుగు దినపత్రిక
ANDHRA PRADESH
prajalaastram999@gmail.com
తెలంగాణ
ఆదివారం 23 -2-2025



## జిల్లా బి జె పి అధ్యక్షురాలు శ్రీలత రెడ్డి కి శుభాకాంక్షలు తెలిపినగిరిజన మోర్చా నాయకులు

**మఠంపల్లి: ఫిబ్రవరి 22, అస్త్రం న్యూస్ :** సూర్యాపేట జిల్లా భారతీయ జనతా పార్టీ నూతన అధ్యక్షురాలు గా నేరేడుచర్ల పట్టణానికి చెందిన పార్టీ సీనియర్ నాయకురాలు చల్ల శ్రీలత రెడ్డి ఎన్నికైన సందర్భంగా శనివారం మఠంపల్లి మండల బిజెపి ఎస్టీ మొర్చా అధ్యక్షులు భూక్యా శివాజీ రాథోడ్ నాయక్ ఆధ్వర్యంలోసూర్యాపేట జిల్లా అధ్యక్షురాలు శ్రీలత రెడ్డి ని కలసి శు భాకాంక్షలు తెలియజేసి శాలువ తో సత్కరించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలం లో పార్టీ బలోపేతం కోసం ఐక్యమత్యంగా కృషి చేయాలని త్వరలో తాను మండలాల పర్యటనలు చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్వామి నాయక్, పాలక వీడు మండల అధ్యక్షులు నరి



నాయక్, తులసి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద యువతి వివాహానికి ఆర్థిక సహాయం

**చొప్పదండి/ధర్మారం, అస్త్రం ఫిబ్రవరి 22 :** పైడి చింతలపల్లి గ్రామానికి నిరుపేద కుటుంబనికి చెందిన సిరిశెట్టి లక్ష్మి కీర్తిశేషులు వెంకటి దంపతుల కూతురు సునీత వివాహానికి ఆర్థిక సహాయం చేయగలరని పాక వెంకటేష్, చరవాణి ద్వారా వధువు కుటుంబ పరిస్థితిని వివరించగా మానవత కృపతో వెంటనే స్పందించి నేటి రోజున కొలుముల దామోదర్ యాదవ్ ఎన్నారై కెనడా 5000 ఆర్థిక సహాయం పంపగా, అట్టి రూపాయలను ఫౌండేషన్ సభ్యులు దొంగతుర్తి గ్రామ ఫౌండేషన్ సభ్యులు దొంగతుర్తి గ్రామా యాదవ సంఘం అధ్యక్షులు తమ్మడ బోయిన అంజయ్య, మూల మల్లేశం, జెల్లా సంపత్, వేల్పుల శంకర్ మరియు గ్రామ నాయకులతో కలిసి అందజేశారు. ఇందులో వడ్లకొండ అంజయ్య, పాక వెంకటేశం, గురువు పల్లె యాదవ సంఘం అధ్యక్షులు బోయిన తిరుపతి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## చొప్పదండిలో మేడిపల్లి సత్యం విస్తృత ప్రచారం

**చొప్పదండి, అస్త్రం, ఫిబ్రవరి 22:** కాంగ్రెస్ పార్టీ బలపరచిన పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డిని గెలిపించాలని మండల కేంద్రంలోని ప్రైవేట్ విద్యా సంస్థల్లో కాంగ్రెస్ శ్రేణులతో కలసి చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం విస్తృత ప్రచారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత విద్యా రంగంపై ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తూ, జాబ్ క్యాలెండర్ రూపొందించి వేల ఉద్యోగాలు భర్తీ చేశామన్నారు. రాబోవు రోజుల్లో నరేందర్ రెడ్డిని గెలిపించాక పట్టభద్రుల ప్రతీ సమస్యని నరేందర్ రెడ్డి తో పాటు నేను కూడా అసెంబ్లీలో ప్రస్తావించి పరిష్కార దిశగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ శ్రేణులు, అభిమానులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



# సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి:జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్



**అస్త్రం ప్రతినిధి: రాజన్న సిరిసిల్ల :** సైబర్ క్రైమ్ నేరాలకు గురైతే www.cyber-crime.gov.in నందు రిపోర్ట్ చేయండి లేదా 1930 టోల్ ఫ్రీ నెంబర్ కి ఫోన్ కి పిర్యాదు చెయ్యండి ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ....ప్రస్తుత సమాజంలో జరుగుతున్న సైబర్ నేరాలు క్రిప్టో/ బిట్ కాయిన్ ఫ్రాడ్, పరమిడ్/ మల్టీ లెవల్ మార్కెటింగ్ ఫ్రాడ్, జంప్డ్ డిపాజిట్ ఫ్రాడ్,నకిలీ విద్యుత్ బిల్లుల మోసాలు, ఇన్వెస్ట్మెంట్ ఫ్రాడ్స్, రుణ యాప్‌ల మోసాలు,ఆన్లైన్ పే మెంట్స్ అడ్వర్టైజ్మెంట్ ఫ్రాడ్స్, ఫెడెక్స్ కొరియర్ ఫ్రేడ్స్ లోన్ యాప్ ల, ఓటీపీ, ఓఎల్ఎక్స్ ఫ్రాడ్స్, నకిలీ సిమ్ కార్డ్స్, లోన్ యాప్స్, అధికారుల పేరుతో వచ్చే ఫోన్ కాల్స్,నకిలీ వెబ్ సైట్స్ పట్ల అప్రమత్తంగా ఉండాలని , సైబర్ నేరాలకు గురైతే వెంటనే www. cybercrime. gov.in లేదా సైబర్ ట్రోల్ ఫ్రీ నెంబర్ 1930 పిర్యాదు చేయాలని తెలిపారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఈవారం రోజులో జరిగిన కొన్ని సైబర్ నేరాలు....ఒక వ్యక్తికి ఒక అపరిచిత వ్యక్తి నుండి మెసేజ్ రావడం జరిగింది ఈ మెసేజ్ లో భాగంగా వ్యక్తి యొక్క ఆర్థిక సంబంధిత సమస్యలను పరిష్కరిస్తారని చెప్పి వ్యక్తి దగ్గర నుండి 30 వేల రూపాయలు తీసుకోవడం జరిగింది.సిరిసిల్ల టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఒక వ్యక్తికి ఆర్బిఐ నుంచి కాల్ చేస్తున్నామని చెప్పి ఇన్సూరెన్స్ పెండింగ్ ఉందని చెప్పి వాట్సాప్ లో ఒక లింక్ పంపించగా బాధితుడు ఆ లింక్ క్లిక్ చేసి క్రెడిట్ కార్డు ఎంటర్ చేయడంతో 50,000 రూపాయలు నష్టపోయాడు. సిరిసిల్ల టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో బాధితుడికి ఎస్బిఐ రివైట్ పాయింట్స్ రీడింగ్ కోసం అని చెప్పి ఒక ఏపీకే ఫైల్ రావడంతో దాన్ని క్లిక్ చేసి అందులో ఎస్బిఐ నెట్ బ్యాంకింగ్ డీటెయిల్స్ లాగిన్ దానితో పాటు ఓటి ప్రింటర్ చేయడంతో 5000 నష్టపోయాడు.ముస్తాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో బాధితుడికి ఒక అన్న నెంబర్ నుంచి హైజిన్స్ కోసం అని చెప్పి ఎస్బిఐ క్రెడిట్ కార్డు సంబంధిత యాప్ పంపిస్తున్నామని చెప్పడంతో బాయదురా ఇన్స్టాల్ చేసుకుని అతని యొక్క క్రెడిట్ కార్డు డీటెయిల్స్ మరియు ఓటీపీ షేర్ చేసుకోవడంతో 20,000/- రూపాయలు నష్టపోయాడు.

## గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్వతంత్ర అభ్యర్థి యాదగిరి శేఖర్ రావుకి తృటిలో ప్రమాదం



**కోరుట్ల, అస్త్రం, ఫిబ్రవరి 22:** గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్వతంత్ర అభ్యర్థిగా పోటీచేస్తున్న యాదగిరి శేఖర్ రావుకి తృటిలో ప్రమాదాన్ని తప్పించుకున్నారు. నిజామాబాద్‌లో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచార కార్యక్రమం ముగించుకుని కరీంనగర్‌కు వెళ్లే మార్గంలో కోరుట్ల వద్ద ఆయన ప్రయాణిస్తున్న కారుకు ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో ఆయన కాలుకు తీవ్ర గాయమైంది. అయితే, ప్రస్తుతం ఆయన ఆరోగ్యం నిలకడగా ఉంది. మద్దతుదారులు, అభిమానులు, ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. ఎన్ని సమస్యలు ఎదురైనా ప్రజాసేవపై తనకున్న నిబద్ధతను కొనసాగిస్తానని, మీ అందరి ఆశీస్సులు నా పై బలంగా ఉండడం వలన నాకు ఏమి కాలేదు అని యాదగిరి శేఖర్ రావు తెలిపారు.

## కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ ఉట్కూరి నరేందర్ రెడ్డి కి మద్దతుగా కాంగ్రెస్ నాయకులు ప్రచారం



**బోయినిపల్లి(అస్త్రం న్యూస్, ఫిబ్రవరి,22):** రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం లో ఈరోజు చొప్పదండి నియోజకవర్గం శాసనసభ్యులు మేడిపల్లి సత్యం,ఆదేశాల మేరకు బోయినిపల్లి మండలంలోని కోరేం, దుంద్రపెల్లి, అనంతపల్లె, బూరుగుపల్లి,గ్రామాలలో పట్ట భద్రుల ఎమ్మెల్సీ కాంగ్రెస్ పార్టీఅభ్యర్థి ఆల్ ఫోర్స్ నరేందర్ రెడ్డి,కి మద్దతుగా బోయినిపల్లి మండల కాంగ్రెస్ నాయకుల అందరం కలిసి పట్టభద్రుల దగ్గరికి వెళ్లి ఆల్ ఫోర్స్ నరేందర్ రెడ్డి,కి మొదటి ప్రాధాన్యత ఓటు వేయాల్సిందిగా విజ్ఞప్తి చేశాంఈ కార్యక్రమంలో బోయినిపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వన్నెల రమణారెడ్డి. ఎక్స్ డి సి ఎం ఎస్ చైర్మన్ ముదిగంటి సురేందర్ రెడ్డి. మార్కెట్ కమిటీ చైర్మన్ బోయిని ఎల్లేష్ యాదవ్. జిల్లా బిసి సెల్ అధ్యక్షులు కుశ.రవీందర్. సెస్ డైరెక్టర్ కొట్టేపల్లి.సుధాకర్. జిల్లా కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షులు. ఏనుగుల కనకయ్య. జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి జంగం అంజయ్య. మార్కెట్ కమిటీ డైరెక్టర్లు ఎండి బాబు రోమాల అజయ్ ఎక్స్ ఎంపీటీసీలు సంభా లక్ష్మీరాజ్యం ఉయ్యాల శ్రీనివాస్ గౌడ్. మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు నాగుల వంశీ. జాగిరి. శోభన్ జంగ సత్యం పురుషోత్తం రెడ్డి సత్యనారాయణ రెడ్డి. రాజిరెడ్డి. లక్ష్మారెడ్డి. తిరుపతి రెడ్డి. రోమాల.అజయ్. రవీందర్ రెడ్డి. పెంచాల సత్తయ్య. నారాయణ. పోలే కొమురయ్య. అనంతరెడ్డి. మునీందర్. పరిసరాం తదితరులు పాల్గొన్నారు



## చెల్లని సీఎంఆర్ఎఫ్ చెక్కు ఇచ్చిన కాంగ్రెస్ ఎమ్మెల్యే.. డబ్బులు రాక లబ్ధిదారు ఆందోళన

### రెండు సార్లు మార్చి ఇచ్చినా చెల్లని చెక్కు

అస్త్రం ప్రతినిధి:గంగాధరచొప్పదండి కాంగ్రెస్ ఎమ్మెల్యే చేతుల మీదుగా తీసుకున్న సీఎంఆర్ఎఫ్ చెక్కు బ్యాంకులో డిపాజిట్ చేస్తే ఈ పేరున ఇంతకుముందే మరొకరు నగదు తీసుకున్నారని సిబ్బంది చెప్పడంతో కంగుతిన్న లబ్ధిదారు.కరీంనగర్ జిల్లా గంగాధర మండలం వెంకపల్లికి చెందిన పిట్టల లలిత రెండేళ్ల క్రితం కరీంనగర్ లోని ప్రైవేటు ఆసుపత్రిలో శస్త్ర చికిత్స చేయించుకొని సీఎంఆర్ఎఫ్ పరిహారం కోసం దరఖాస్తు చేసుకుందిగతేడాది చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం చేతుల మీదుగా రూ.12 వేల సీఎంఆర్ఎఫ్ చెక్కు అందుకుందిబ్యాంకులో డిపాజిట్ చేయగా ఈ పేరు మీద ఇంతకముందే వేరే వాళ్ళు నగదు తీసుకున్నారని చెప్పడంతో తిరిగి ఆ చెక్కును హైదారాబాద్ కు పంపించారు.అయితే అధికారులు మళ్ళీ తిరిగి అదే చెక్కును పంపించడంతో బ్యాంకు సిబ్బందికి చూపించిన లబ్ధిదారు భర్త.. అయితే చెక్కు నెంబర్ మారలేదని నెంబర్ మారితేనే డబ్బులు వస్తాయని బ్యాంకు సిబ్బంది చెప్పడంతో నిరాశగా వెనుదిరిగాడు . ప్రభుత్వ అధికారులు స్పందించి తమకు వెంటనే సీఎంఆర్ఎఫ్ పరిహారం ఇప్పించాలని కోరుతున్న బాధిత దంపతులు

## ప్రభుత్వ డాక్టర్ నిర్లక్ష్యం వాళ్ళ తల్లి మృతి..

అస్త్రం ప్రతినిధి:పెద్దపల్లి జిల్లా కేంద్రంలో మాతా శిశు ఆసుపత్రి వైద్యుల నిర్లక్ష్యం వల్ల తల్లి మరణించింది.పెద్దపల్లి మండలం పెద్దబొంకురు గ్రామనికి చెందిన కలవైన సౌమ్య w/o నవీన్ శుక్రవారం ఉదయాం 21 రోజున పెద్ద ఆపరేషన్ చేయగా రాత్రి 2 గంటలకు సీరియస్ కండీషన్ లొ తల్లి ఉందని కరీంనగర్ హాస్పిటల్ కు పంపించారు. అక్కడి డాక్టర్లు తల్లి చనిపోయింది అని తెలిపారు. పదే పదే ఇలా అవుతున్నా ఎందుకు ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోంది, పేద ప్రాణాలకు విలువ లేదా?తల్లి మరణానికి ఎవరు కారకులు? ప్రభుత్వం వారి పైన ఎలాంటి చర్యలు తీసుకుంటుంది. ఆస్పత్రిలో పండంటి మగ బిడ్డకు జన్మనిచ్చిన తల్లి మరణించడంతో ఆ బిడ్డ ఇప్పుడు అనాథ తనకి తల్లి ప్రేమను ఎవరు చూపిస్తారు.?



7
సామాన్యుడి ఆయుధం
ప్రజల అస్త్రం
T/AP/2024/0304/1072/41
తెలుగు దినపత్రిక
ANDHRA PRADESH
prajalaastram999@gmail.com
విశాఖపట్నం | అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు జిల్లా
ఆదివారం 23 -2-2025

# శంకరం ప్రభుత్వ భూములపై సామాజిక తనిఖీ నిర్వహించాలి

## ఆంధ్రప్రదేశ్ ఆదివాసి సంఘం. గౌరవ సలహాదారు అజయ్ కుమార్

**అనకాపల్లి అస్త్రం ఉత్తరాంధ్ర బ్యూరో:** అనకాపల్లి జిల్లాలో 8 మండలాలలో ఉన్న ఆదివాసీల భూములు భూమాఫియా కాజేస్తుందని దానికి కొంతమంది రెవెన్యూ అధికారులు సహకరించడంతోపాటు తాము కూడా అందులో భాగస్వాములు అవుతున్నారని ఆంధ్రప్రదేశ్ ఆదివాసి సంఘం గౌరవ సలహాదారు పిఎస్ అజయ్ కుమార్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఆయన తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. భూమి రికార్డులపై అవగాహన లేకపోవడం, చట్టాలకు సంబంధించిన హక్కులు చైతన్యం లేకపోవడం కారణంగా వారిని దళారీలు మోసం చేస్తున్నారన్నారు. అనకాపల్లి జిల్లాలో శంకరం గ్రామంలో పెద్ద ఎత్తున ప్రభుత్వ బంజరు భూములు, సీలింగ్ మిగులు భూములు ఆదివాసీలకు ఇచ్చారని అవి అన్యాక్రాంతమవుతున్నాయని వాటిపై సామాజిక తనిఖీ నిర్వహించాలని ఆయన డిమాండ్ చేశారు. ఎనిమిది మండలాల్లో జిల్లా జాయింట్ కలెక్టర్ భూ సమస్యల పరిష్కారానికి మండల స్థాయి కోఆర్డినేషన్ కమిటీలు వేశారని అయితే అందులో గిరిజన సంక్షేమ శాఖ అధికారులు లేకపోవడంతో ఆదివాసీల తరఫున మాట్లాడే వారు లేరని ఆయన గుర్తు చేశారు. 8 మండలాల్లో ఆదివాసీల నివసిస్తున్న రెవెన్యూ గ్రామాలకు సంబంధించిన భూమి సమస్యలలో గిరిజన సంక్షేమ శాఖ అధికారులను తప్పనిసరిగా భాగస్వాములు చేయాలని ఆయన జిల్లా కలెక్టర్కు విజ్ఞప్తి చేశారు. మాడుగుల మండలంలోని శంకరం రెవిన్యూ గ్రామాన్ని మోడల్గా తీసుకొని ఈ గ్రామంలో వెలుగు ప్యారా లీగల్స్, గిరిజన సంక్షేమ శాఖ అధికారి, రెవెన్యూ అధికారులతో ఒక కమిటీని వేసి ప్రభుత్వ భూములపై సమగ్ర విచారణ జరిపించాలని ఆయన జిల్లా కలెక్టర్ గారికి విజ్ఞప్తి చేశారు. శంకరం గ్రామంలో ప్రభుత్వ భూములపై సామాజిక తనిఖీ నిర్వహించాలని కోరుతూ ఆదివాసీలు స్థానిక తాసిల్దార్ కు వినతి పత్రం అందజేశారు.






# విమెన్స్ ఉషు పోటీల్లో గణేష్ అకాడమీ ప్రతిభ

**చోడవరం అస్త్రం ప్రతినిధి :** రాష్ట్రస్థాయి కే లో ఇండియా విమెన్స్ ఉషు పోటీల్లో గణేష్ అకాడమీ విద్యార్థులు ప్రతిభ చూపారు. ఈనెల 20, 21 తేదీల్లో రాజమండ్రిలో జరిగిన రాష్ట్రస్థాయి కే లో ఇండియా విమెన్స్ ఉషు లీగ్ (చైనీస్ మార్షల్ ఆర్ట్స్) పోటీల్లో స్థానిక గణేష్ డిఫెన్స్ అకాడమీకు చెందిన అన్నపూర్ణ 48 కేజీల విభాగంలో బంగారు పథకం సాధించగా, 60 కేజీల విభాగంలో లావణ్య , 65 కేజీల విభాగంలో సాయి లక్ష్మి బంగారు పతకాలు సాధించి సౌత్ జోన్ పోటీలకు ఎంపికైనట్లు ఆంధ్రప్రదేశ్ ఉషు అసోసియేషన్ ఫౌండర్ మోహన ముత్యాలరావు తెలిపారు. పథకాలు సాధించిన క్రీడాకారులను ద్రోణాచార్య అవార్డు గ్రహీత వెంకటేశ్వరరావు , రాష్ట్ర ఉషు అసోసియేషన్ జనరల్ సెక్రటరీ నరసింహారావు , ప్రెసిడెంట్ ఆదిశేషులు, విశాఖపట్నం కోచ్ వెంకటేష్ ,రమ్య అభినందించారు. చోడవరం ప్రాంత గ్రామీణ యువతను క్రీడాకారులుగా, సైనికులుగా మలుచుతున్న గణేష్ డిఫెన్స్ అకాడమీ డైరెక్టర్ పుల్లేటి గణేష్ సేవలను పలువురు కొనియాడారు.

# ఆదర్శ పాఠశాలలో ఆరో తరగతి ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం



**చీడికాడ అస్త్రం ప్రతినిధి:** ఏపీ మోడల్ స్కూల్ మంచాలలో 2025 26 విద్యా సంవత్సరానికి గాను ఆరో తరగతి ప్రవేశాలకు ఆన్లైన్లో దరఖాస్తులు స్వీకరిస్తున్నట్టు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు చెరకాపు వెంకటలక్ష్మి తెలిపారు. దరఖాస్తు చేసుకోవాలనుకునే విద్యార్థులు 5వ తరగతి పూర్తి చేసి ఉండవలెననీ. ఈనెల 25వ నుండి మార్చి 31వరకు ఆన్లైన్లో దరఖాస్తులు చేసుకోవడానికి గడువు ఇవ్వడం జరిగిందన్నారు.ఓ సి,బి సి అభ్యర్థులు 150 రూపాయల రుసుము ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు 75 రూపాయల పరీక్ష రుసుము చెల్లించి ఏప్రిల్ 20న జరిగే ఈ పరీక్షకు హాజరు కావాల్సి ఉంటుంది. ప్రవేశ పరీక్ష ఆబ్జెక్టివ్ పద్ధతిలో ఉంటుంది ఆరో తరగతిలో ప్రవేశం మెరిట్ రోస్టర్ ఆధారంగా ఇవ్వబడుతుందని ఆమె తెలిపారు. ఆసక్తి కలిగిన విద్యార్థులు వెంటనే ఈ అవకాశాన్నివినియోగించుకోవలసిందిగా ఆమె కోరారు. ఈ క్రింది వెబ్సైట్లో ద్వారా ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవచ్చుననీ, www.csc.ap.gov.in www.apms.apcfss.in. మరిన్ని వివరాల కోసం పాఠశాలలోసంప్రదించవచ్చునన్నారు.

# ఈ నెల 25 నుంచి మత్స్య గుండం మహా శివరాత్రి జాతర

## గోడ పత్రికలు ఆవిష్కరించిన ఇంచార్జి ఐటీడీఏ పి ఓ ,ఏం. జె అభిషేక్ గౌడ



**అల్లూరి జిల్లా, హుకుంపేట అస్త్రం ప్రతినిధి:** ఈ నెల 25,26,27 తేదీల్లో హుకుంపేట మండలం, మఠం పంచాయతీ లోని మత్స్య గుండం శ్రీ మత్స్య లింగేశ్వర స్వామి వారి జాతర నిర్వహించడం జరుగుతుందనీ పాడేరు ఐటీడీఏ ఇంచార్జి ప్రాజెక్ట్ అధికారి, జాయింట్ కలెక్టర్ ఏం. జె అభిషేక్ గౌడ తెలిపారు, శనివారం పాడేరు ఐటీడీఏ కార్యాలయం వద్ద మత్స్య గుండం ఉత్సవ కమిటి తో కలిసి గోడ పత్రికలను ఆవిష్కరించారు, మూడు రోజుల పాటు జరిగే ఈ జాతర లో ఎటువంటి ఇబ్బందులు లేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని స్పష్టం చేసారు,అనంతరం ఉత్సవ కమిటీ చైర్ పర్సన్ మఠం శాంత కుమారి మాట్లాడుతు ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఆలయం మరియు పరిసరాల్లో ఏర్పాట్లు దాదాపుగా పూర్తి అయ్యాయన్నారు,25,26 తేదీల్లో సాంస్కృతిక కార్యక్రమాలు, భజన, శివ పార్వతుల కళ్యాణం వైభవం గా నిర్వహిస్తున్నామని తెలిపారు, విరాళ దాతల సహకారం తో 26 ఉదయం గిరిజన విలేకరుల సేవాసంఘం ఆధ్వర్యంలో పులిహోర ప్రసాదం, మంచినీరు పంపిణి,26 మధ్యాహ్నం ఉత్సవ కమిటీ, ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదానం,26 సాయంత్రం అల్లూరి ఆదివాసీ విలేకరుల సంక్షేమ పరిరక్షణ సేవా సంఘం ఆధ్వర్యంలో అన్న సంతర్పన,27న శ్రీ మోద మాంబ తాపీ మేస్త్రిల వెల్ఫేర్ సొసైటి అల్లూరి జిల్లా వారి సహకారం తో భారీ అన్న దానం దేవాలయం ఆవరణలో భక్తుల సౌకర్యార్థం ఏర్పాటు చేశామన్నారు, ప్రతి ఏడాది లాగే భక్తులు ఈ సంవత్సరం మత్స్య గుండం విచ్చేసి మత్స్య లింగేశ్వరా స్వామి వారి ఆశీస్సులు పొంది, మహా శివరాత్రి జాతర విజయవంతం చెయ్యాలని కోరారు,ఈ కార్యక్రమం లో ఉత్సవ కమిటీ అధ్యక్షులు మినుముల గోపాల పాత్రుడు , ఉత్సవకమిటీ ప్రధాన కార్యదర్శి పాంగి మత్స్య కొండ బాబు , ఉత్సవ కమిటీ ఉపాధ్యక్షులు వంతల ఈశ్వర్ , ప్రోటోకాల్ ఇంచార్జి మఠం సింహ చలం నాయుడుపాల్గొన్నారు.

# విద్యుత్ స్తంభాలు వేశారు వీధి దీపాలు మరిచారు..

**అస్త్రం ప్రతినిధి డుంబ్రిగుడ:-** డుంబ్రిగుడ మండల కేంద్రంలోని గుంటసీమ రోడ్డు ప్రభుత్వ ఉన్నత పాఠశాల, టిక్కిలి బెడ్డ వీధిలో వీధి దీపాలు కల్పించాలని విద్యార్థులు, స్థానిక గ్రామస్తులు కోరుతున్నారు. వీధి దీపాలు లేక రాత్రుల్లో చిమ్మ చీకటిగా ఉంటుండడంతో రాత్రి వేళల్లో పాములు, తెళ్లు, , వంటి విశాపూరితమైన జీవులు హానిచేస్తాయని భయంతో రాకపోకలు సాగించడానికి పలు ఇబ్బందులు పడుతున్నామని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పలుమార్లు అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడంలేదని అంటున్నారు. తక్షణమే సంబంధిత అధికారులు స్పందించి వీధిదీపాలు కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.



# ఈనెల 25న అభయాంజనేయ స్వామి తీర్థ మహోత్సవం



చీడికాడ అస్త్రం ప్రతినిధి : అభయాంజనేయ స్వామి తీర్థ మహోత్సవం సందర్భంగా గోడ పత్రికను చినగోగాడ గ్రామంలో శనివారం ఆలయ కమిటీ విడుదల చేశారు. అనకాపల్లి జిల్లా చీడికాడ మండలంలోని జి కొత్తపల్లి పంచాయతీ శివారు చిన గోగాడ గ్రామంలో వెలసి ఉన్న అభయాంజనేయ స్వామి తీర్థ మహోత్సవం ఈ నెల 25న నిర్వహిస్తున్నట్లు ఉత్సవ కమిటీ పెద్దలు గ్రామ సర్పంచ్ తెలిపారు. ఈ తీర్థ మహోత్సవ సందర్భంగా ఆరోజు వేకువ నుండే ధూప దీప నైవేద్యాలతో పూజలు జరపబడనని, కుంకుమ పూజలు అభిషేకాలు అర్చనలు జరుపబడునని, ఇదే కాకుండా గ్రామంలో పలు సాంస్కృతి కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని ఆలయ కమిటీ తెలిపారు.

# గురుకుల ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానం



**దేవరాపల్లి, అస్త్రం ప్రతినిధి :** తెనుగుపూడి సాంఘికసంక్షేమ శాఖ అంబేడ్కర్ గురుకుల పాఠశాల, కళాశాలలో ప్రవేశాలకు అహ్వానం పలుకుతున్నట్లు ప్రిన్సిపాల్ పి.రఘు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఐదవ తరగతిలో ప్రవేశానికి ఏప్రిల్ 6న ఉదయం10నుంచి మధ్యాహ్నం 12 వరకు, ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం ప్రవేశానికి మధ్యాహ్నం 2 నుంచి 4.30 వరకు పరీక్షలు నిర్వహించనున్నారు. మార్చి 6వ తేదీలోగా దరఖాస్తులు ఆన్లైన్ చేయాలన్నారు. మొత్తం సీట్లు 80 ఉన్నాయన్నారు. అందులో ఎస్.సి 60.బి.సి.సి 10. ఎస్.టి 5. బిసీ 4. ఓసి 1 సీట్లుకు పరీక్షలు నిర్వహించబడతాయన్నారు.

# సీఐ శ్రీనివాసరావును విధుల నుండి శాశ్వత తొలగింపు!

## ఆదేశాలు జారీ చేసిన ప్రభుత్వం



విశాఖపట్నం. అస్త్రం ఉత్తరాంధ్ర బ్యూరో: అవినీతి ఆరోపణలు ఎదుర్కొన్న సిఐ బత్తుల శ్రీనివాసరావుని విధుల నుండి శాశ్వతంగా తొలగిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. గుంటూరు నగరంపాలెం పోలీసులకు రొంపిచర్ల మండలం సంతగుడిపాడుకి చెందిన రామారావు,( సీఐ )తనకు 35 లక్షలు మోసం చేశారని సిఐపై 2021లో ఫిర్యాదు చేశారు.రామారావు ఫిర్యాదుతో అప్పట్లో జీరో ఎఫ్ఐఆర్ పై కేసు నమోదు చేసిన నగరంపాలెం పోలీసులు దర్యాప్తు జరిపి అధికారులకు నివేదించడంతో సస్పెన్షన్ కు గురయ్యారు. 2021 నుండి భత్తుల శ్రీనివాసరావుసస్పెన్షన్ లోనే ఉన్నారు.సిఐ బత్తుల శ్రీనివాసరావుపై నగరంపాలెం పీఎస్ లో మూడు,తెనాలి,అరండల్ పేట,విశాఖపట్నంలో పలు చీటింగ్ కేసులు నమోదయ్యాయి.విశాఖపట్నంలో రిటైర్డ్ ఆర్మీ అధికారిని మోసం చేసి 35 లక్షలుబత్తుల శ్రీనివాసరావు పై ఫిర్యాదులు అందాయి. దీంతో విచారణ జరిపి విధుల నుండి తొలగిస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. ప్రకాశం జిల్లా పోతవరం గ్రామానికి చెందిన శ్రీనివాసరావు నరసరావుపేట,పిడుగురాళ్ల, పెదకూరపాడు, నకరికల్లు స్టేషన్ లలో ఎస్సైగా పనిచేసారు.

# మార్చి 19 వరకు బ్రూసెల్లా వ్యాధి నిరోధక టీకా కార్యక్రమం: ఏడి చిట్టి నాయుడు



**చీడికాడ అస్త్రం ప్రతినిధి :** మాడుగుల ఏరియా పశు వైద్యశాల పరిధిలోని చీడికాడ, మాడుగుల మండలాలలో బ్రూసెల్లా వ్యాధి నిరోధక టీకా కార్యక్రమం జరుగుతుందని మాడుగుల ఏరియా పశు వైద్య శాల సహాయ సంచాలకులు డా. చిట్టి నాయుడు ఒక ప్రకటనలో తెలిపారు. కార్యక్రమంలో భాగంగా శనివారం కండివరం గ్రామం లో జరుగుతున్న బ్రూసెల్లా వాక్సిన్ కార్యక్రమాన్ని మాడుగుల ఏరియా పశు వైద్య శాల సహాయ సంచాలకులు డా. చిట్టి నాయుడు ఆకస్మికంగా తనిఖీ చేశారు.అనంతరం మాట్లాడుతూ మండల%శీ%లోని అన్ని గ్రామాలలో ఈ బ్రూసెల్లా వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం మార్చి నెల 19 వరకు జరుగుతుందని పాడి రైతులు తమ దగ్గరున్న 4 నుంచి 8 నెలల వయసు గల ఆడ పెయ్యలకు ఈ టీకాలు తప్పకుండా వేయించుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఖండివరం పశు వైద్యాధికారి డా. గణేష్ ,పశు వైద్య సహాయకుడు సంతోష్ కుమార్,రమేష్ పాల్గొన్నారు.

8
సామాన్యుడి ఆయుధం
ప్రజల అస్త్రం
T/AP/2024/0304/1072/41
తెలుగు దినపత్రిక
ANDHRA PRADESH
prajalaastram999@gmail.com
విశాఖపట్నం | అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు జిల్లా
ఆదివారం 23 -2-2025



## వైసీపీలో పార్టీ అధ్యక్ష పదవులు ఎంపిక

**రోలుగుంట అస్త్రం ప్రతినిధి :** మండలంలోని నర్సీపట్నం నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే గణేష్ క్యాంప్ కార్యాలయంలో పార్టీ నాయకులు కార్యకర్తలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా మాజీ ఎమ్మెల్యే గణేష్ మాట్లాడుతూ నర్సీపట్నం నియోజకవర్గ రైతు విభాగం అధ్యక్షులుగా కొల్లు సత్యనారాయణ, ఆర్ టి ఐ అధ్యక్షులుగా సుర్ల రమణను ఎంపిక చేశామని తెలిపారు. మా పై ఎంతో నమ్మకంతో పార్టీ బాధ్యత కల్పించినందుకు మాజీ సి ఎం జగన్మోహన్ రెడ్డి కు మాజీ ఎమ్మెల్యే గణేష్ కు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే పార్టీని బలోపేతం చేసి మా పదవికి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో చోద్యం మాజీ పి ఏ సి ఎస్ అధ్యక్షులు కిలపర్తి పెద్దిరాజు,వైస్సార్సీపీ మండల ఉపాధ్యక్షులు పాము అప్పలనాయుడు,కొమిరా సర్పంచ్ అల్లు రాజుబాబు, మాజీ పి ఏ సి ఎస్ అధ్యక్షులు కొల్లు అప్పలనాయుడు పాల్గొన్నారు.

## ముగిసిన పీసా శిక్షణ తరగతులు



**కొయ్యూరు అస్త్రం ప్రతినిధి :** కొయ్యూరు మండలంలో పిసా శిక్షణ కార్యక్రమాలు ముగించారు. గత ఎనిమిది రోజుల నుంచి 16 బ్యాచ్లగా కొయ్యూరు మండల పరిధిలో విధులు నిర్వహించిన పంచాయతీ రాజ్ ఉద్యోగులు సచివాలయ సిబ్బంది, స్థానిక సంస్థల, ఎంపీపీ జడ్పీటీసీ, స్వయం సహాయ సంఘాలకు సంబంధించిన ప్రతి సంఘం నుంచి ఒక సభ్యులు తో ఈ శిక్షణ కార్యక్రమంలో చాలా శ్రద్ధగా అందరూ వినియోగించుకున్నారు, ఇప్పటివరకు జరిగిన శిక్షణ తరగతులు ప్రతిరోజు 95% హాజరు తగ్గకుండా హాజరైనందుకు ఏపీఎస్ఐఆర్డి డిప్యూటీ డైరెక్టర్ జే. రామనాథం, సంబంధిత ఎంపీడీవో ఎఒ, పిఓపిఆర్డి, ఎమ్ఓటీ లకు, ఆఫీస్ సిబ్బందికు, అభినందనలు తెలిపారు, అలాగే ఈ శిక్షణ కార్యక్రమం అనంత శిక్షణ పొందిన వారిచే ఫీడ్బ్యాక్, ఆన్లైన్ ద్వారా, క్విజ్ నిర్వహించారు, ఈ క్విజ్ లో పాల్గొన్న వారందరికి ధ్రువీకరణ పత్రాలు ఇచ్చి , అభినందించారు, ఈ శిక్షణ తరగతులు ముగింపు అనంతరం, ఎంపీడీవో ఎస్ కే వి ప్రసాద్,ఏ శిక్షణ తరగతులు జరిగిన హాజరై ఆ చట్టాలు ఇతర అంశాలపై అవగాహన పెంచుకొని, ప్రజలకు మంచి జవాబుదారితనం ఇవ్వాలని సంబంధిత సిబ్బందికి ఆదేశించారు, స్వయం సహాయక సంఘాల శిక్షణ పొందిన వారు, ప్రతినెల వివో సమావేశంలో, మీ గ్రూప్ సభ్యులతో ఈ పీసా శిక్షణలో నేర్చుకున్న అంశాలన్నీ, మీరు మీ గ్రూపు సభ్యులకు తెలియపరచాలని ఆదేశించారు.

## ఉత్తరాంధ్ర ఏం ఎల్ సి ఎన్నికలకు సర్వం సిద్ధం



**జీ కే వీధి అస్త్రం ప్రతినిధి:** ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తి చేశామని తాసిల్దార్ టి రామకృష్ణ తెలిపారు. జికేవీధి బాలికల ఆశ్రమ పాఠశాలలో పోలింగ్ కేంద్రం నెంబర్ 88 వద్ద పోలింగ్ సిబ్బంది కోసం వసతి ఏర్పాట్లు పూర్తి చేసామని తెలిపారు. మండలంలో మొత్తం 117 మంది ఓటర్లు ఉండగా అందులో 63 మంది పురుష, 54 మంది మహిళ ఉపాధ్యాయ ఓటర్లు ఉన్నారన్నారు. ఈనెల 27వ టీచర్ ఎమ్మెల్సీ ఎన్నిక రోజున ఉపాధ్యాయ ఓటర్లందరికి అందరికీ ప్రత్యేక క్యాజువల్ లీవులు ప్రభుత్వం ప్రకటించిందని అందరూ పోలింగ్ బూత్ వద్ద ఓటునువినియోగించుకోవాలన్నారు. ఎన్నికల రోజు ఎంపీడీవో ఆధీనంలో మోడల్ కోడ్ ఆఫ్ కాండక్ట్అమలుజరుగుతుందన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనకు తావు లేకుండా పోలింగ్ బూత్ ప్రాంగణమంతా 144 సెక్షన్అమల్లోఉంటుందన్నారు. ఎన్నికల సందర్భంగా ఈనెల 25 నుండి 28 వరకు ఇటువంటి మద్యం అమ్మకాలు చేపట్టకూడదని ఆదేశించారు. నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఆర్ఐ మహదేవ్ సీనియర్ అసిస్టెంట్ చిన్నయ్యపడల్, వీఆర్వోలులింగాలు,నాగేశ్వరరావు పాల్గొన్నారు.

# స్కౌట్స్ శిక్షణతో క్రమశిక్షణ, సేవాభావం

### మంచి ఆలోచనలతో మెరుగైన సమాజం
### విద్యార్థులు రోల్ మోడల్ గా ఎదగాలి
### "వరల్డ్ థింకింగ్ డే" సందర్భంగా డీఈవో బ్రహ్మాజి.





**పాడేరు, అనంతగిరి, అస్త్రం ప్రతినిధి :** స్కౌట్ శిక్షణతో విద్యార్థులలో క్రమశిక్షణ, సేవా భావం పెంపొందుతుందని జిల్లా విద్యాశాఖాధికారి బ్రహ్మాజి అన్నారు. స్కౌట్ ఉద్యమ పితామహుడు బాడెన్-పావెల్ జన్మదినాన్ని పురస్కరించుకుని ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలో బాలురు తలారిసింగి పాడేరు శనివారం నిర్వహించిన "వరల్డ్ థింకింగ్ డే" (ప్రపంచ ఆలోచనా దినోత్సవం) వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. స్కౌట్ అధికారులతో కలిసి బాడెన్-పావెల్ చిత్రపటానికి పూలమాలవేసి ఆయన చేసిన సేవలను స్మరించుకున్నారు. అనంతరం విద్యార్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ ఏ దేశంలోని ప్రజలు మంచి ఆలోచనలతో మెలుగుతారో ఆ దేశ భవిష్యత్తు బంగారుమయం అవుతుందన్నారు. 'మన ప్రపంచం- మన భవిష్యత్తు' అనే నినాదంతో 2025 వరల్డ్ థింకింగ్ డే ని జరుపుకుంటున్నామన్నారు. ప్రజలకు మంచి ఆలోచనల ప్రాముఖ్యతను తెలియజేయడానికి, పర్యావరణం, విద్య, లింగ సమానత్వం లాంటి సామాజిక అంశాలపై చర్చించేందుకు ఇటువంటి సమావేశాలు ఉపయోగపడతాయన్నారు. అంతేకాక యువతకు గల అధికారాలు, వారి బాధ్యతలపై అవగాహన కల్పించేందుకు అవకాశం ఏర్పడుతుందన్నారు. అందుకే స్కౌట్స్ అండ్ గైడ్స్ విభాగం ప్రపంచ సోదర భావాన్ని, ఐక్యతకు గల ప్రాధాన్యత గురించి విద్యార్థులకు చెప్పడం జరుగుతుందన్నారు. స్కౌటింగ్ ద్వారా శారీరక, మానసిక, సామాజిక పరిణామం సాధించవచ్చని అందువల్ల ప్రతి విద్యార్థి స్కౌటింగ్లో పాల్గొని సమాజానికి సేవ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో స్కౌట్స్ అండ్ గైడ్స్ జిల్లా కార్యదర్శి బాక లవకుశ, పాఠశాల ప్రదనోపాద్యయరాలు కంబిడి సుమిత్ర, వ్యయమ ఉపాద్యయులు, సింహాచలం జి. మన్మద రావు స్కౌట్స్ అండ్ గైడ్స్ విద్యార్థులు పాల్గొన్నారు.

# జిల్లాలో ఇంటింటి చెత్త సేకరణ ప్రత్యేక డ్రైవ్

### జిల్లా పంచాయతీ అధికారి లవ రాజు



పాడేరు, అనంతగిరి అస్త్రం ప్రతినిధి : రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మాత్యులు, పంచాయతీరాజ్ కమిషనర్ ఆదేశముల మేరకు శనివారం జిల్లావ్యాప్తంగా గల 42,525 గ్రామ పంచాయతీలలో ఇంటింటి చెత్త సేకరణ ప్రత్యేక డ్రైవ్ ను నిర్వహించినట్లు జిల్లా పంచాయతీ అధికారి లవ రాజు తెలిపారు. పాడేరు పంచాయతీ నీలకంఠ నగర్ ప్రాంతంలో, అదేవిధంగా హుకుంపేట మండలం జీకే మండ గ్రామంలో ప్రతి ఇంటి నుండి చెత్త సేకరణ గావించామని, ఇంటింటి చెత్త శేఖరణలో మండల అభివృద్ధి అధికారి, పంచాయతీ సిబ్బంది, సర్పంచ్, క్లాఫ్ మిత్రలు ఉత్సాహంగా పాల్గొన్నారని తెలిపారు. శనివారం 935 కేజీల పొడి చెత్త, 753 కేజీల తడి చెత్తతో పాటు 5952 ప్లాస్టిక్ బాటిల్స్, 912 కేజీల ప్లాస్టిక్ సేకరించడం జరిగిందని వివరించారు. ప్రత్యేక డ్రైవ్ లో భాగంగా ప్రతి ఇంటి నుండి తడి పొడి చెత్తలు వేరువేరుగా సేకరించడం జరిగిందని, ప్రజలందరూ అందుకు సహకరించారని డిపిఓ అభినందించారు. అదేవిధంగా ఆదివారం కూడా జిల్లా వ్యాప్తంగా చెత్త సేకరించడం జరుగుతుందని, అందుకు ప్రజలు సహకరించాలని డిపిఓ కోరారు.



## కళాశాలలో ఘనంగా ఫేర్వెల్

### రసవతారంగా సాగిన డాన్స్ పోటీ

**దుంబ్రిగూడ అస్త్రం ప్రతినిధి :** దుంబ్రిగుడ కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో





శనివారం ఫేర్వెల్ డే సందర్బంగా ఆటలు పాటలు సాంస్కృత నృత్యాలతో స్టూడెంట్స్ వేడుకను ఘనంగాజరుపుకున్నారు.శనివారం విద్యార్థులు జరుపుకున్నా . పేర్వాల్ డే దుంబ్రిగుడ మండల కేంద్రం లో ఎప్పుడు ఎవరు ఎక్కడ నిర్వహించని విదంగా కాలేజీ యాజుమాన్యం ప్రత్యేక చొరవతో ఈ పేర్వాల్ డే పంక్షన్ నిర్వహించారు .ఈ సందర్భంగా కళాశాల విద్యార్థిని, విద్యార్థులు వివిధ సంస్కృతిక కార్యక్రమాలతో పాటు గిరిజన సంప్రదాయమైన దింసా నృ త్యాలను ప్రదర్శిస్తూ ఘనంగా జరుపుకున్నారు. విద్యార్థుల దింసా నృత్యాల ఆటపాటలతో కళాశాల ఆవరణ అంతా పండగ వాతావరణం కనిపించింది. పేర్వాల్ డే వేడుకను చూడటానికి భారీ ఎత్తున్న యువతి, యువకులు, పెద్దలు వేదిక వద్దకు చేరుకున్నారు.

## 1/70 చట్టానికి వైసిపి కూడా తూట్లు పొడవడానికి చూసింది

### భారత ఆదివాసీ పార్టీ

**జీ కే వీధి అస్త్రం ప్రతినిధి:** ఏజెన్సీలో 1/70 భూబదాలయింపు నిషేధ చట్టానికి వైసిపి కూడా తూట్లు పొడవడానికి చూసిందని వైయస్సార్ కాంగ్రెసు పార్టీకి ఆదివాసీల చట్టాల మీద సదభిప్రాయమేమీ లేదని భారత్ ఆదివాసీ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు మొట్టడం రాజబాబు అన్నారు. వైయస్సార్ కాంగ్రెసు పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఏడుగురు ఆదివాసీ ఎమ్మెల్యేలు షెడ్యూల్ ప్రాంతంలో 1/70 చట్టానికి వ్యతిరేకంగా గిరిజనేతరులకు గృహనిర్మాణాల కోసం ఒకటిన్నర సెంట్ల భూమిని ఇవ్వాలని ముఖ్యమంత్రి కార్యాలయం(సియంఓ)కి లేఖ వ్రాసారు.వైసిపికి చెందిన అప్పటి ఆదివాసి ఎమ్మెల్యే 1/70 చట్టం ఉండటం వల్లే ఏజెన్సీ కి పెట్టుబడుల రావడం లేదని అన్నారు.1/70 చట్టం,పీసా చట్టానికి వ్యతిరేకంగా షిర్డీసాయి ఎలక్ట్రికల్ సంస్థకు చింతపల్లి మండలం ఎర్రవరంలో హైడ్రోపవర్ ప్రాజెక్ట్ నిర్మాణానికి కేబినెట్ నిర్ణయం తీసుకుంది.మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి తండ్రి రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా పాడేరు సభలో 1/70 చట్టానికి వ్యతిరేకంగా గిరిజనేతరులకు గృహ నిర్మాణాలకు సెంటున్నర స్థలం ఇవ్వాలని నిర్ణయించారు, 1/70 చట్టానికి వ్యతిరేకంగా బాక్సైట్ మైనింగ్ తవ్వకాల కోసం చింతపల్లిలో ఆదివాసీలు మాట్లాడడానికి అవకాశం లేకుండా ప్రజాభిప్రాయ సేకరణ జరిపించారు.తెలుగు దేశం పార్టీ,కూటమి ప్రభుత్వం మాత్రమే కాదు ఆదివాసేతర పార్టీలన్ని 1/70 భూబదాలయింపు నిషేధచట్టానికి వ్యతిరేకమని మరొక్కసారి ఆయన స్పష్టం చేశారు.



## బాలికల ఆశ్రమ పాఠశాలను సందర్శించిన తహాశీల్దార్ రామకృష్ణ

**జీ కే వీధి అస్త్రం ప్రతినిధి:** ఉపాధ్యాయులు పాఠశాలలో మూడవ తరగతిలో ప్రత్యేక తరగతులు తీసుకున్న జీ కే వీధి తహాశీల్దార్ . భాషణం,లేఖనం పై తర్ఫీదు ఇవ్వాలని తహాశీల్దారు టి రామకృష్ణ ఆదేశించారు.శనివారం జీకే వీధి బాలికల ఆశ్రమ పాఠశాలను ఆయన సందర్శించారు.ఈ సందర్భంగా తహాశీల్దారు తరగతి గదిలో విద్యార్థులకు పాఠాలు బోధించి విద్యార్థులచే తెలుగు పాటలు,పద్యాలుపాడించారు.భోజనశాల నిర్మాణం పూర్తిచేయించాలని విద్యార్థులు తహాశీల్దారునుకోరారు,అనంతరం విద్యార్థులతో సహపంక్తి భోజనం చేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం పల్లవిపాల్గొన్నారు.

సామాన్యుడి ఆయుధం
ప్రజల అస్త్రం
T/AP/2024/0304/1072/41
తెలుగు దినపత్రిక
ANDHRA PRADESH
prajalaastram999@gmail.com






# పారమ్మకొండ జాతర ఏర్పాట్ల పరిశీలించిన మంత్రి సంధ్యారాణి

**మన్యం జిల్లా అస్త్రం ఉత్తరాంధ్ర బ్యూరో :** మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని శ్రీ శ్రీ శ్రీ పారమ్మతల్లి అమ్మవారి కొండపై జరిగే జాతర ఏర్పాట్లను స్త్రీ శిశు సంక్షేమ3 శాఖ,గిరిజన శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి పరిశీలించారు.ఈ సందర్భంగా అమ్మవారి ఆలయ పరిసరాల్లో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించి, భక్తుల సౌకర్యార్థం చేపట్టాల్సిన చర్యలపై సంబంధిత అధికారులకు సూచించారు.భక్తుల రద్దీ, ప్రాంగణంలో పారిశుద్ధ్యం, తాగునీరు, శిబిరాలు, పోలీసు భద్రత వంటి అంశాలపై సమీక్ష నిర్వహించి, మెరుగైన ఏర్పాట్లు చేపట్టేలా చర్యలు తీసుకోవడానికి మంత్రి ప్రత్యేకంగా ఆదేశించారు.పారమ్మకొండ జాతర వైభవంగా నిర్వహించేందుకు అధికార యంత్రాంగం అన్ని రకాల ఏర్పాట్లు పూర్తి చేసేలా కృషి చేస్తోందనీ మంత్రి సంధ్యారాణి తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు ఆలయ కమిటీ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## ముమ్మరంగా డ్రంక్ అండ్ డ్రైవ్ వాహన తనిఖీలు

**చోడవరం అస్త్రం ప్రతినిధి:** చోడవరం పోలీస్టేషన్ పరిధిలో శనివారం సాయంత్రం బస్టాండ్ సమీపంలో సీఐ అప్పలరాజు ఎస్సై కార్తీక్ ఆధ్వర్యంలో సిబ్బందితో ముమ్మరంగా డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు చేశారు. ఈ సందర్భంగా హెల్మెట్ చలానా పెండింగ్ కేసులు తనిఖీలు చేసారు వీటిలో పెండింగ్లో ఉన్న చలానాలు కట్టించారు. డ్రైవింగ్ పట్ల అప్రమత్తంగా ఉండాలని తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, మద్యం సేవించి వాహనాలు నడపరాదని, మైనర్ లో వాహనాలు తీయరాదని, మైనర్లకు వాహనాలు ఇస్తే వాహన యజమానులు తల్లిదండ్రులపై కేసు నమోదు చేయడం జరుగుతుందని, సీఐ అప్పలరాజు సూచించారు.






## నిరుద్యోగులు ఆందోళన పడవద్దు ఎమ్మెల్యే ముప్పిడి

**కొవ్వూరు అస్త్రం ప్రతినిధి :** గ్రూప్ 2 పరీక్షలు వాయిదా వేయడం పై నిరుద్యోగులు ఆందోళన చెందవలసిన అవసరం లేదని కొవ్వూరు శాసనసభ్యులు ముప్పిటి వెంకటేశ్వరరావు అన్నారు. శనివారం కొవ్వూరు పట్టణంలో శాసనసభ్యులు మీడియాతో మాట్లాడుతూ రోస్టర్ విధానాన్ని సరి చేసిన తర్వాత గ్రూప్ 2 నోటిఫికేషన్ విడుదల చేయడం జరుగుతుందని అన్నారు. నిరుద్యోగులు అందరికీ ఉద్యోగ అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ పరిశీలకులు గొర్రెల శ్రీధర్, మాజీ మున్సిపల్ చైర్మన్ సురపనేని చిన్ని కూటమి నాయకులుపాల్గొన్నారు.

# మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు ప్రత్యేక ఏర్పాట్లు



**కార్యనిర్వాహక అధికారి. గిరి రాజు నరసింహ బాబు. ఆలయ వ్యవస్థాపక చైర్మన్ కొమ్మినేని చిన్న ఆదినారాయణ**

**మహాశివరాత్రి సందర్భంగా భక్తులకు ప్రత్యేక బస్సులు ఏర్పాట్లు : డిపో మేనేజర్**

**ఆలయ ప్రాంగణంలో భద్రత ఏర్పాట్లు పటిష్టంగా ఉండేవిధంగా చర్యలు : సీఐ భీమా నాయక్**

**కనిగిరి అస్త్రం ప్రతినిధి:** శ్రీ నారాయణ స్వామి వారి దేవస్థానములో 67వ సప్తాహ్నిక మహాశివరాత్రి బ్రహ్మోత్సవములు సందర్భంగా ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆలయ కార్య నిర్వాహక అధికారి గిరిరాజు నరసింహ బాబు, ఆలయ వ్యవస్థాపక చైర్మన్ కొమ్మినేని చిన్న ఆదినారాయణ సందర్భంగా ఉత్సవాల ఏర్పాట్లపై ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహాశివరాత్రి బ్రహ్మోత్సవములు సందర్భంగా దేవస్థానమునకు వచ్చు ప్రతిభక్తుడికి ఎటువంటి అసౌకర్యము కలగకుండా ఏర్పాట్లు చేయాలని ఎమ్మెల్యే ఆదేశాల మేరకు ఏర్పాట్లలో భాగంగా భక్తులకు త్రాగు నీటి సౌకర్యము, భక్తులు ఎండకు ఇబ్బందిపడకుండా ఎక్కడిఅక్కడ టెంట్లు టాయిలెట్స్ ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు. భక్తులు ఆలయానికి వచ్చి వెళ్లేందుకు వీలుగా ఆర్టీసీ డిపో మేనేజర్ తో మాట్లాడి పది ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేయడం జరుగుతుందని. అదేవిధంగా ఆలయ ప్రాంగణంలో, ఆలయానికి వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు జరగకుండా ఎటువంటి అసాంఘి కార్యక్రమాలకు తావివ్వకుండా, గొడవలు అల్లర్లు దొంగతనాలు వంటివి జరగకుండా పోలీసు వారి సహకారం తీసుకోవడం జరుగుతుందని, దీనిపై సమావేశానికి వచ్చిన సర్కిల్ ఇన్స్పెక్టర్ భీమా నాయక్ ఆలయ ప్రాంగణంలో భద్రత ఏర్పాట్లు పటిష్టంగా ఉండేలా చర్యలు తీసుకుంటామని తెలిపారన్నారు. భక్తులు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించుకోవచ్చు అని ఎవరికి ఎటువంటి ఇబ్బందులు జరగకుండా ఆలయంలో ప్రత్యేక ఏర్పాట్లు చేయడం జరుగుతుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్కిల్ ఇన్స్పెక్టర్ భీమానాయక్, స్వామివారి కుటుంబ సభ్యులు కొమ్మినేని వెంకటరావు కార్యాలయ సిబ్బంది, పోలీసులు అధికారులు ప్రజాప్రతినిధులు ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.





## పాకల పాటి రఘువర్మను గెలిపించండి

### అభివృద్ధికి దోహదపడండి ..మంత్రి గుమ్మడి సంధ్యారాణి

**మన్యం జిల్లా అస్త్రం ప్రతినిధి:** కూటమి ప్రభుత్వం బలపరిచిన ఎమ్మెల్యే అభ్యర్థి పాకలపాటి రఘువర్మ నుగెలిపించి అభివృద్ధికి దోహదపడాలని మంత్రి ఉపాధ్యాయులను కోరారు. మన్యం జిల్లా పాచిపెంట మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులతో స్త్రీ, శిశు సంక్షేమం గిరిజన శాఖా మంత్రి గుమ్మిడి సంధ్యారాణి శనివారం నేరుగా మాట్లాడారు. ఎమ్మెల్సీ ఎన్నికలలో కూటమి అభ్యర్థిగా బలపరిచిన పాకలపాటి రఘువర్మ కి మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించిన మంత్రి సంధ్యారాణి ఉపాధ్యాయులను కలిసి పాకలపాటి రఘువర్మ కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కూటమి నేతలు పాల్గొన్నారు.

## నాటు సారా స్థావరం పై దాడి



**కొవ్వూరు అస్త్రం ప్రతినిధి :** తూర్పుగోదావరి జిల్లా తాళ్లపూడి మండలం తుపాకులగూడెం గ్రామంలో రాతి చెరువు సమీపంలోని వీరవల్లి వెంకటనారాయణ జీడి మామిడి తోటలో రహస్యంగా నాటు సారా తయారు చేస్తున్న స్థావరంపై కొవ్వూరు ఎక్సైజ్ సీఐ సత్యనారాయణ ఎస్సై రవికుమార్, కే సత్యనారాయణ, కే నారాయణ, కానిస్టేబుల్ ఎం నాగేశ్వరరావు సిబ్బందితో దాడులు నిర్వహించి 35 లీటర్ల నాటు సారా, నాటు సారా తయారీ ఉపయోగించే 16 డ్రమ్ముల బెల్లపు ఊట ఐదు కేజీల అమోనియం స్వాధీనం చేసుకుని ధ్వంసం చేశారు. నిందితుడు రాయుడు దానయ్య పాత నేరస్తుడు అయినప్పటికీ తయారీ కేంద్రంగా తయారుచేసి అమ్ముతున్నట్లు సిఐ తెలిపారు. దీనిపై కేసు నమోదు చేసి విచారణ జరుగుతున్నట్లు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తలపెట్టిన నవోదయ 2.0 నాటు సారా రహిత ఆంధ్ర ప్రదేశ్ లో భాగంగా ఎక్కడైనా సారా మరియు గంజాయి విక్రయిస్తున్న తమకు గాని 14405 కు డయల్ చేసి తెలియజేయాలని కోరారు. సారా తయారుచేసిన విక్రయించిన గంజాయి విక్రయించిన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## పేరా బత్తులకు పట్టం కడదాం




**కొవ్వూరు అస్త్రం ప్రతినిధి:** పట్టుబద్రులంతా పేరాబత్తుల రాజశేఖరం కి పట్టం కట్టాలని కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు కూటమి నాయకులు ముమ్మరంగా ప్రచారం చేశారు. కొవ్వూరు మండలంలో శనివారం నందమురు, ఐ పంగిడి సచివాలయం ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలు మరియు కొవ్వూరు పట్టణంలో ప్రైవేట్ పాఠశాలలు ఏపీ ఆర్టీసీ డిపో ఉద్యోగస్తులను కలిసి ఉభయగోదావరి జిల్లాల ఎమ్మెల్సీ కూటమి అభ్యర్థి పేరా బత్తుల రాజశేఖరం సీరియల్ నెంబర్ ఒకటిపై మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ పరిశీలకులు గొర్రెల శ్రీధర్, మాజీ మున్సిపల్ చైర్మన్ సురపనేని చిన్ని కూటమి నాయకులు పాల్గొన్నారు.